## కరెంటు బిల్లు గొడవ..ప్రాణం తీసింది
### తండ్రిని చంపిన తనయుడు

**వికారాబాద్,ఆగస్టు 29, ప్రభాతవార్త:** కరెంటు బిల్లు గొడవ ఓ వ్యక్తి ప్రాణం బలిగొంది. తండ్రి కొడుకుల మధ్య మాటా మాట పెరగడంతో తండ్రి తలపై కుమారుడు రాడ్‌తో కొట్టడంతో ప్రాణం కోల్పోయిన సంఘటన వికారాబాద్ మండల పరిధిలో మంగళవారం చోటు చేసుకంది. ఈ సంఘటనకు సం బంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వికారాబాద్ మండలం అత్వెల్లి గ్రామానికి చెందిన ఎక్‌మామిడి రాంచంద్రయ్య(58), అతని కుమారుడు యాదయ్యలు సోమవారం రాత్రి కరెంటు బిల్లు విషయంలో గొడవ పడ్డారు. ఇరువురి మధ్య మాటా మాట పెరగడంతో యాదయ్య రాడ్‌తో తండ్రి రాంచంద్రయ్య తలపై కొట్టాడు. దీంతో రాంచంద్రయ్య తలకు తీవ్రంగా గాయాలు అయ్యాయి. విష యం గమనించిన కుటుంబ సభ్యులు రాంచంద్రయ్యను చికిత్స నిమిత్తం వికారాబాద్ ప్రభత్వాసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి రాంచంద్రయ్య అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ టంగుటూరు శ్రీను తెలిపారు.




రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త


## అధికారులు సిబ్బంది బాగోగులపై దృష్టి సారించాలి
### -జిల్లా ఎస్పీ కోటిరెడ్డి



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
అధికారులు సిబ్బంది యొక్క క్రమశిక్షణతో పాటుగా వారి బాగోగులపైన దృష్టి సారించాలని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పని చేస్తున్న ఐటిసిటి, ఎఆర్, స్పెషల్ బ్రాంచ్ ,భరోసా, డిసిఆర్‌బి, కంట్రోల్ రూమ్, కమ్యూనికేషన్, కో ఆపరేటివ్ సొసైటీ, పే సెక్షన్ ,బడ్జెట్ సెక్షన్, ఎ. సెక్షన్, ఎంటి సెక్షన్, రికార్డ్స్ సెక్షన్ అధికారులతో కో ఆర్డినేషన్ సమావేశాని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా ఎస్పీ కోటిరెడ్డి ఆయా సంబంధించిన శాఖల అధికారులతో మాట్లాడి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ....అన్ని శాఖ అధికారులు ఒకరితో ఒకరు సమన్వయంతో పని చేస్తూ ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఏమైనా ఇబ్బందులు కల్గిన వెంటనే వాటిని పూర్తి చేసుకుంటూ ముందుకు వెళ్తూ జిల్లా పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు మంచిపేరు తీసుకురావాలని సూచించారు .ప్రతి శాఖ అధికారులు ఒకరితో ఒకరు సమన్వయంతో పని చేసుంటూ పోలీస్ స్టేషన్‌లలో పనే చేసే అధికారులకు అవసరం అయిన సలహాలు, సూచనలు అందించాలని ప్రతి ఒక్కరు తాము పని చేసే ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి ఒక్కరూ లీడర్ లక్ష్యానలను అలవార్చుకొని లీడర్ లాగా తమ సెక్షన్లను నడిపించాలని ప్రతి ఒక్కరు తమ కింద పని చేస్తున్న సిబ్బందిపైన ప్రత్యేక దృష్టి పెట్టి వారి బాగోగులు కూడా చూసుకోవాలని ప్రతి ఒక్కరూ నిర్భయంగా ,నిజాయితీగా, నొర్మొహమాటంగా ,క్రమిశిక్షణతో విధులు నిర్వహించాలని కంట్రోలరూమ్ అధికారులు ఎల్లప్పుడు అలర్ట్‌గా ఉండి జిల్లాలో జరిగే సంఘటనలపైన దృష్టి పెట్టాలని, జిల్లాలో ఏర్పాట చేసిన సిసిటివిలపైన ఏదైనా రిపేర్ అయినా సిసి టీవిలను వెంటనే పూర్తి చేయాలని అదేవిధంగా డిఎస్‌బి, ఐటిసిటి, డిసిఆర్‌బి, డిపిఓ సెక్షన్ మరియ ఇతర అధికారులు ఎప్పటికప్పుడు పూర్తిస్థాయిలో తమ విధులను ప్రశాంతమైన వాతావరణంలో చూసుకోవాలని ఏదైనా ఇబ్బందులు ఉన్నట్లు అయితేపై అధికారులకు తెలియజేయాలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ శ్రీనివాస్ రావు, డిటిసి అదనపు మురళీధర్ ,డిఎస్‌పీలు, ఇన్స్ పెక్టర్‌లు, ఎస్‌లు, భరోసా సిబ్బంది, డిపిఓ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి మహేందర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్



మంత్రి మహేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న కలెక్టర్ నారాయణ రెడ్డి

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు ,గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన పట్నం మహేందర్ రెడ్డిని మంగళవారం జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి హైదరాబాద్‌లోని మంత్రి స్వగృహంలో కలిసి బోకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కలెక్టర్‌తో జిల్లా పాలన సంబంధమైన పలు అంశాలను చర్చించారు. ప్రజలకు మంచి పరిపాలన అందిద్దామన్నారు.

# "జంపు జిలానీ"లతో భద్రం నాయకా!

**- వెంటే ఉంటారు... అదును చూసి జెండా ఎత్తేస్తారు - నాయకులకు తిప్పలుగా మారనున్న వైనం - అడిగినంత ఇస్తే సరి... లేదంటే అంతే మరి...!**

షాద్‌నగర్, ఆగస్టు 29, (ప్రభాతవార్త) :

ఓ నాయక... ఒక్క క్షణం... ఎన్నికలు సమీపిస్తున్నాయిగా అని ఎవరంటే వారిని నమ్మేస్తే ఇక అంతే మన పని... అందరు మన వారే అని నమ్మి ఆదరిస్తే అధ:పాతాళానికి వెళ్లక తప్పదు... జర భద్రం నాయక.... చూసి అడుగేయ్

ఎన్నికలు సమీపిస్తుండటంతో రోజు రోజుకు బరిలో నిలిచే నేతలకు టెన్షన్ పెరిగిపోతుంది... టికెట్ వస్తుందా రాదా అన్న టెన్షన్ కంటే వెంటే ఉన్నా నాయకుడు ఉంటడా గోడ దూకేస్తాడా అన్న టెన్షన్ ఎక్కువైపోయింది.... పాపం ఎవరిని నమ్మాలి... ఎవరిని నమ్మొద్దో తెలియక తికమకపడుతున్నారు... తమ వెంట ఉండే నాయకులకు, కార్యకర్తలను అడిగింది ఇచ్చి... కావాల్సింది చేసి పెడుతూ... నిత్యం కంటికి రెప్పలా కాపాడుపోవాల్సిన పరిస్థితి నెలకొంది. నమ్మకం అనే ముసుగులో జంపు జిలానీలు అదును చూసి జెండా ఎత్తేస్తారు... దీంతో నాయకులు ఒక్కసారిగా బొక్కబోర్ల పడే ప్రమాదం లేకపోలేదు... ప్రస్తుత రాజకీయ పరిస్థితులను ఓ సారి పరిశీలిస్తే...

### కొంటేనే రాజకీయం...

ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లోకి ఓ సారి పరిశీలిస్తే పూర్తిగా కొనడం అమ్మడంగా మారిపోయిందని సామాన్య ప్రజలు సహితం నిత్యం చెప్పే మాట. రాజకీయాలు చేయాలంటే ముందు నాయకుడికి కొనడం రావాలి అన్నట్లు మారిపోయింది. ఎంత పెట్టి కొంటే అంత మంది మన వెంట ఉంటారు. లేదంటే నట్టేటా వదిలేసి పోతారు. మంత్రులు, ఎమ్మెల్యేల నుంచి సామాన్య నాయకులు, కార్యకర్తల వరకు ఎవరు ఎప్పుడు ఎటు వైపు దూకేస్తారో తెలియని ఆయోమయ పరిస్థితి ప్రస్తుత రాజకీయ తీరు. ఎన్నికలు సమీపిస్తుండటంతో ఎంతో కాలంగా నమ్మకంతో తమ వెంటే తిరిగిన నాయకుడైనా, కార్యకర్తయినా అదును చూసి గోడ దూకేస్తున్నారు పార్టీ మార్చేస్తున్నారు. నమ్ముకున్న నాయకుడి భవితవ్యం అధ:పాతాళానికి పడిపోతుంది. కష్టాలు నష్టాలు వచ్చిన వెంట ఉన్న నాయకుడి కోసం పనిచేసే కాలం కాదు నాయక... ప్రస్తుతం తమ స్వలాభం కోసం నాయకుడినే నట్టేట ముంచేసే వారే అధికం...

### ఎన్నికల వేళా తప్పని తిప్పలు...



వెంట ఉన్నట్లు ఉంటు నే అదును చూసి జెండా ఎత్తేసే ఇలాంటి వారితో నమ్మిన నాయకుడికి తిప్పలు తప్పడం లేదు... ఎన్నికల సమయంలో షాద్‌నగర్ నియోజకవర్గంలో ఈ తంతు మరి ఎక్కువైపోయే ప్రమాదం పొంచి ఉందన్నట్లు విశ్వసనీయ సమాచారం. ముఖ్యంగా గ్రామ స్థాయిలో చాలా మంది నాయకులు తమ అనుచరులతో ఇటు నుంచి అటూ... అటు నుంచి ఇటూ అన్నట్లుగా జంప్ చేయడానికి రెడీగా ఉన్నట్లు తెలుస్తుంది. నియోజకవర్గంలోని కొందుర్గు, చౌదరిగూడ, కొత్తూరు, నందిగామ, ఫరూఖ్‌నగర్, కేశంపేట మండలాల్లో చాలా మంది నాయకులు పార్టీలు మారడానికి చూస్తున్నాట్లు గ్రామాల్లో తమ తమ అభిమానులు, కార్యకర్తలతో సమావేశాలు సహితం నిర్వహిస్తున్నట్లు సమాచారం. దీనికి తోడు గ్రామాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ తదితర పార్టీల్లో ఒకే పార్టీలో రెండు గ్రూపులుగా విడిపోయి ఉన్న నాయకులు సహితం తమ దారి తమ చూసుకోవడానికి సిద్దమవు తున్నారు. నమ్మిన వారే నట్టేట ముంచి పోతుంటే... ఇక బరిలో నిలబడే నాయకులు ఎంత ఖర్చు పెట్టిన ఏం లాభం... ఎంతో కాలంగా వెంటే ఉండి ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగాక నాయకుడిని అమాంతం వదిలేసి తమ దారి తము చూసుకుంటారు. మరి కొందరైతే వెంటే ఉంటారు పక్కా వారి కోసం పని చేస్తారు ఇలాంటి వారితో యమడేంజర్...

### ఈ మధ్య కాలంలో చాలానే....

షాద్‌నగర్ నియోజకవర్గానికి వచ్చే సరికి ఈ మధ్య కాలంలో ఇలాంటివి చాలానే జరిగాయి, జరుగుతున్నాయి... ముఖ్యంగా అభి వృద్ధి పేరుతో అధికార పార్టీకి చోట మోట నాయకుల తమ అనుచరులతో ఎక్కువగా వలసలు పోతున్నారు. అదేవిధంగా అధికార పార్టీలో ఎంత కాలం పని చేసిన గుర్తింపు రావడం లేదని ప్రతిపక్షా పార్టీలు కాంగ్రెస్, బీజేపీ ల వైపు సహితం ఈ వలసలు జరుగుతునే ఉన్నాయి. దీంతో నమ్ముకున్న నాయకులకు ఎవరు ఎక్కడ ఉంటారో తెలియక తికమకపడాల్సిన పరిస్థితి నెలకొంది. గడిచిన మూడు నాలుగు నెలల్లో ఇలా చాలా మంది నాయకులు అధికార ప్రతిపక్షాల పార్టీలలోకి జంప్ జిలానీగా ఎగిరిపోయారు. అసలే ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో ఈ నాయకుల తీరుతో మరింత ఇబ్బందులు తలెత్తే పరిస్థితి లేకపోలేదు.

### జర భద్రం నాయక...!

తనకు సమయం, సందర్భం వస్తే చాలు గోడలు దూకే నాయ కులతో జర భద్రం నాయక...! అసలే ఎన్నికలు సమీపిస్తుండటంతో ఇప్పటికే కోటాను కోట్ల రూపాయలు ఖర్చు చేసుకొని గంపెడు ఆశలతో ఎమ్మెల్యే టికెట్ కోసం ఎదురుచూస్తున్న నాయకులకు ఈ ఇలాంటి సమస్యలు పెద్ద తలనొప్పిగా మారే ప్రమాదం ఉంది. గమనించ కుండా గుడ్డిగా నమ్మితే ఇక అంతే.... రాబోయే ఎన్నికల్లో బొక్కబోర్ల పడటం తప్పదు... ప్రతి నాయకుడు, కార్యకర్త ఈ సమయంలో ఎంతో అవసరం, అందుకే చెపుతున్నాం నాయక... జర భద్రం... ఇది మేలుకొలుపు మాత్రమే.. జరుగుతున్న రాజకీయాలతో ఎంతో మంది నాయకులు అధ:పాతాళానికి పడిపోయి ఉన్న ఆస్తులు అమ్ముకొని సర్వం కోల్పోయిన వారు ఉన్నారు.. జాగ్రత సుమా...!

## ఇంటికి కన్నం వేయడంలో ముగ్గురు దిట్ట

- కన్నం వేసే దొంగలను కటకటాల్లోకి పంపిన షాద్‌నగర్ పోలీసులు
- విలేకరుల సమావేశంలో కేసు వివరాలు వెల్లడించిన ఏసీపీ రంగస్వామి
- రూ.95వేల నగదు, సెల్‌ఫోన్ స్వాధీనం



మీడియాకు నిందితులను చూపిస్తు వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ రంగస్వామి

పట్టుబడిన నగదు, సెల్‌ఫోన్

**షాద్‌నగర్, ఆగస్టు 28, (ప్రభాతవార్త) :**
పొట్టకూటి కోసం రాష్ట్రం కాని రాష్ట్రం వచ్చి ఉదయం నుంచి సాయంత్రం వరకు చాదర్, దుప్పట్ల వ్యాపారం చేసుకుంటూ బ్రతుకుదేరువు వెల్లదీస్తున్న వారే వీరి టార్గెట్ ఇలా వ్యాపారం చేసుకుంటూ జీవనం కొనసాగించే వారిపై ఈ ముగ్గురు ప్రత్యేక దృష్టి పెట్టి ఇంటికి కన్నం వేసి దొరికిన కాడికి దోచుకుపోతారు... ఇలాంటి వారి పట్ల ప్రజలు, వ్యాపారస్తులు కొంత అప్రమత్తంగా ఉండాలని స్థానిక రంగస్వామి సూచించారు. షాద్‌నగర్ పట్టణంలోని సాయిబాబ కాలనీలోని ఓ ఇంట్లో దొంగతనం చేసి పట్టుబడిన ముగ్గురు దొంగలను మంగళవారం పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఏసీపీ రంగస్వామి మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి దొంగతనం వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ... మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన శ్యామ్‌లాల్ బంజార అనే వ్యాపారి మరో 15 మందితో కలిసి ఒక బృందంగా ఏర్పాడి షాద్‌నగర్ చుట్టు ప్రక్కల చాదర్, దుప్పట్ల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. వీరు ప్రతినిత్యం ఉదయాన్నే వ్యాపార నిమిత్తం బయటకు వెళ్లి తిరిగి సాయంత్రానికి ఇంటికి చేరుకుంటారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఇర్షాద్, మపుజ్, ఫరీద్‌ఖాన్‌లు వ్యాపారుల కదలికలపై కన్నేసి వారు వ్యాపారానికి బయలుదేరిన అనంతరం ఈనెల 22వ తేదిన సాయిబాబ కాలనీలోని వారి ఇంట్లోకి చొరబడి రూ.1లక్ష ,, సెల్‌ఫోన్‌ను దొంగిలించుకుపోయారు. సాయంత్రం ఇంటికి వచ్చిన బాధితులు దొంగతనం జరిగిన విషయాన్ని గ్రహించి పోలీసులకు సమాచారం అందజేశారు. అనంతరం పోలీసులు రంగప్రవేశం చేసి సీసీ కెమెరాల పుటేజీల ద్వార నిందితుల కదలికలను పరిగట్టి తమదైన శైలిలో ఆ ముగ్గురిని విచారించగా దొంగతనం చేసింది వారే అని ఒప్పుకున్నారు. అనంతరం వారి వద్ద నుంచి 95వేల నగదు, 1 సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు. ఈ ముగ్గురు దొంగలు ఇదీ వరకే కర్ణాటకలోని రాయిచూర్, మహబూబ్‌నగర్, జడ్చర్ల తదితర ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడినట్లు సమాచారం ఉందని ఏసీపీ వివరించారు. మరిన్ని సమాచారాలు సేకరించి వీరిపై తదుపరి చర్యలు తీసుకుంటామని ఆయన విలేకరుల సమావేశంలో వివరించారు. ఈ కేసును చేదించడంలో పట్టణ సీఐ కె.ప్రతాప్‌లింగం, డిటెక్టివ్ సీఐ రాంరెడ్డి, ఎస్సై నయిమోద్దీన్, క్రైమ్ టీం కానిస్టేబుల్స్ రవి, యాదగిరి, మోహన్ రాజు, రఫీలు కీలక పాత్ర పోషించారని, ఉన్నతాధికారుల ద్వార వారికి తగిన రివార్డులు అందించడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ విలేకరుల సమావేశంలో సీఐ కె.ప్రతాప్‌లింగం, డిటెక్టివ్ సీఐ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే అండర్‌పాస్ బ్రిడ్జి పనులను త్వరగా పూర్తి చేయాలి

**మేడ్చల్, ఆగస్టు 29. ప్రభాతవార్త ః**
గుండ్లపోచంపల్లి మున్సిపాలిటి పరిధిలోని కండ్లకోయకు వెళ్లే దారిలో చేపడుతున్న రైల్వే అండర్‌పాస్ బ్రిడ్జి పనులను సత్వరమే పూర్తి చేయాలని కోరుతూ కలెక్టర్‌కు బిజెపి మేడ్చల్ నియోజకవర్గ కన్వీనర్ మోహన్‌రెడ్డి వినతి పత్రం అందజేశాడు. గుండ్లపోచంపల్లి నుండి కండ్లకోయ గ్రామానికి వెళ్లే రోడ్డులో రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి పనులు సంవత్సర కాలంగా నిలిచిపోయాయని. దీంతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నాయని వినితిలో పేర్కొన్నాడు. కేంద్ర ప్రభుత్వం అన్ని విదాల ప్రక్రియలు పూర్తి చేసినా, రాష్ట్ర ప్రభుత్వం, మున్సిపల్ శాఖ వారు స్థలం ఇవ్వని కారణంగా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా బ్రిడ్జి పనులు ఉన్నాయని తెలిపాడు. పనులు ఆగిపోవడంతో మున్సిపల్ పరిదిలోని కంపనీలకు, మేడ్చల్ వైపు వెళ్లే వారిని తీవ్ర ఇబ్బందులు ఎదురౌతున్నాయని, సుదూర ప్రయాణం చేయాల్సి వస్తున్నదని అన్నాడు. బ్రిడ్జి నిర్మాణ పనులు కొనసాగేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరాడు.

# గ్రామీణ ప్రాంత రహదారులకు మహార్దశ

### -మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి

**షాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంత లింకు రహదారులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, గనులు, భూగర భ్వనరుల శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం షాబాద్ మండల పరిధిలోని కొమరబండ, రేగడి దోస్వాడ గ్రామాల మధ్య వాగుపై రూ.5కోట్ల సీఆర్ఆర్ నిధులతో చేపట్టనున్న బ్రిడ్జీ నిర్మాణ పనులకు చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి, జడ్పీచైర్‌పర్సన్ తీగల అనితా రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్యతలో కలిసి శంకుస్థాపన చేశారు. పట్నం మహేందర్‌రెడ్డి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి మొదటిసారిగా షాబాద్ మండలానికి రావడంతో షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి, ఎంపీపీ ప్రశాంతిమహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ ఏర్పాటు చేసి ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వారు మాట్లాడుతూ.... రంగారెడ్డి జిల్లాలో బ్రిడ్జిల నిర్మాణానికి రూ. 124కోట్లు మంజూరయ్యాయన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో ఈసీ, మూసీ వాగులపై 10బ్రిడ్జీలు నిర్మాణానికి గాను రూ.52కోట్లు మంజూరైనట్లు తెలిపారు. షాబాద్ మండలంలో తిమ్మారెడ్డిగూడ, హైతాబాద్, చందన్‌వెల్లి, ఏట్లఎర్రవల్లి, కొమరబండ గ్రామాల్లోని వాగులపై బ్రిడ్జిల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. భారత దేశంలోని అత్యుత్తమ పరిశ్రమలు చందన్‌వెల్లి, సీతారాంపూర్ పారిశ్రామికవాడలో నెలకొనెందుకు మంత్రి కేటీఆర్ కృషి చేస్తున్నట్లు తెలిపారు. తద్వారా యువతకు, మహిళలకు రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున్న ఉపాధి అవకాశాలు కల్గుతాయన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణ ప్రభుత్వం రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ, దళితబంధు, కేసీఆర్ కిట్ వంటి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్, బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాలైన కర్నాటక, మహారాష్ట్రల్లో రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ, దళితబంధు ఉన్నాయని ప్రశ్నించారు. చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ప్రజలను మభ్యపెట్టే విధంగా ఉన్నాయని విమర్శించారు. ప్రతిపక్షాలు ఓర్వలేక ధరణి మీద విమర్శలు చేస్తున్నారన్నారు. సీఎల్‌పీ నాయకులు భట్టి విక్రమార్క గులాభి ప్రభుత్వం చేస్తున్న పథకాలపై విమర్శలు చేయడం సముచితం కాదన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఏఎంసీ చైర్మెన్ నర్సింగ్‌రావు, పీఏసీఎస్ చైర్మెన్ శేఖర్‌రెడ్డి, సర్పంచ్ చంద్రశేకర్, వైస్ ఎంపీపీ జడల లక్ష్మి, మాజీ ఏఎంసీ చైర్మెన్ మతీన్, వెంకటయ్య, శ్రీనివాస్‌గౌడ్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కూర వెంకటయ్య, సర్పంచులు నర్సింహ్మారెడ్డి, కవిత, మల్లేష్, శ్రీనివాస్‌గౌడ్, దర్శన్, ఎంపీటీసీలు మధుకర్‌రెడ్డి, వనిత, కరుణాకర్, నాయకులు మహేందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, రామస్వామి, రాజేందర్‌గౌడ్, శేఖర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ముక్రం ఖాన్, గోపాల్ తదితరులు ఉన్నారు.



బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

## అర్హులైన లబ్ధిదారులకు బ్యాంకర్లు రుణాలు అందించాలి

**-మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య -కలెక్టరేట్‌లో జరిగిన డిసిసి,డిఎల్ఆర్‌సి బ్యాంకర్ల సమావేశం**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 29, ప్రభాతవార్త**
అర్హులైన లబ్దిదారులకు బ్యాంకర్లు రుణాలు అందించాలని, లక్ష్యాలకు అనుగుణంగ రుణాలు ఇవ్వటానికి బ్యాంకర్లు కృషి చేయాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య సూచించారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ హాల్‌లో బ్యాంకర్ల, సంబంధిత అధికారులతో డిసిసి, డిఎల్ ఆర్‌సి సమావేశంను నిర్వహించారు. గత జూన్ నుంచి త్రైమాసికంలో జిల్లా పనితీరును సమీక్షించటానికి జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య మాట్లాడుతూ ఇప్పటి వరకు బ్యాంకర్లు జూన్ త్రైమాసి కంలో 67.70శాతం లక్ష్యాన్ని సాధించినందుకు బ్యాంకర్లందరిని అభినం దించారు. లక్ష్య సాధనలో వెనకబడిన బ్యాంకర్లు తమ పనితీరునె మెరు గుపర్చుకోవాలన్నారు. రైతులకు పంట రుణాలు, టర్మ్‌లోన్‌లు, వ్యవసా య అనుబంధ రుణాలు విరివిగా అందించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ, పరిశ్రమలు, డిఆర్‌డిఓ తదితర శాఖల ద్వారా ప్రభు త్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు బ్యాంకులు ఉపాధి యూనిట్ల, స్థాపన, చిన్న, మధ్య తరహా, విద్య, గృహ నిర్మాణం, ఇతరు ప్రాధాన్యత రంగాలకు అర్హులైన పేద లబ్దిదారులకు మంజూరు చేయాలని కోరారు. చిరు వ్యాపారులు, తమ వ్యాపారాలను విస్తరించుకోవటానికి అవగాహన కల్పి స్తూ విరివిగా రుణాలు అందించాలని కోరారు. ప్రభుత్వ శాఖల అధికారు లు, బ్యాంకర్లు సమన్వయంతో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు నిర్ణీత గడువులోగా రుణాలు మంజూరు చేయాలని అన్నారు. బ్యాంకులో ధరఖాస్తులు పెండింగ్‌లో లేకుండ చూసుకోవాలన్నారు. తిరస్కరణకు గురైన వాటిని పరిశీలించి తగు రీతిలో బ్యాంకులు పంపాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రతి నెలకొకసారి లేనిచో రెండు నెలలకు ఒకసారి తప్పనిసరిగ బ్యాంకర్లు బెనిఫిషరీ మీటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. స్వయం సహాయక సంఘాల రుణాలను సకాలంలో తిరిగి చెల్లించే విధంగ బ్యాంకర్లు సంబంధిత అధికారులతో సమన్వ యంతో చూసుకోవాలన్నారు. వన్‌టైం సటిల్‌మెంట్ పై ప్రత్యేక కార్యక్ర మాలను చేపట్టాలని ఆయన సూచించారు. ఆర్థిక అక్షరాస్యత, నగదు రహిత డిజిటల్ లావాదీవీలపై అవగాహన కల్పించాలని బ్యాంకర్లకు సూ చించారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాసులు ఆర్‌బిఐ ఎల్‌డిఓ తాన్య, నాబార్డ్ డిడిఎం సురబి, జిఎండిఐసి రవీందర్, జడ్పీసి ఇఓ దేవసహాయం, జిల్లా వ్యవసాయ అధికారి మేరి రేఖ, జిల్యా ఉద్యా నవన అధికారి, ఆయా బ్యాంకుల మేనేజర్లు, డిఆర్‌డిఓ పద్మజారాణి, మెప్మా, ఎస్సీ కార్పోరేషన్, డిఐసి, కెవిఐసి, ఆర్బీఐ, నాబార్డుతో పాటు పలువురు జిల్లా అధికారులు, పాల్గొన్నారు.



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో బ్యాంకర్లతో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య,పాల్గొన్న అధికారులు

## మున్సిపల్ అభివృద్ధికి కృషి

### -మున్సిపల్ చైర్‌పర్సన్ దీపికా నర్సింహరెడ్డి

**మేడ్చల్, ఆగస్టు 29. ప్రభాతవార్త ః**
మున్సిపల్ ప్రగతికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని మేడ్చల్ మున్సిపల్ చైర్మన్ దీపికా నర్సింహరెడ్డి అన్నారు. మేడ్చల్ మున్సిపల్ పరిధి 2వ వార్డులో రూ. 50 లక్షల నిదులతో చేపడుతున్న సిసి రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణ పనులను స్థానిక కౌన్సిలర్ సరితా మల్లేష్ గౌడ్‌తో కలిసి చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటిలోని ప్రజా సమస్యలను గుర్తించి వెనువెంటనే పరిష్కరిస్తున్నామని, అదే విదంగా మౌళిక వసతుల ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. మంత్రి మల్లారెడ్డి సహకారంతో అన్ని రకాల అభివృద్ధి చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ ఉప సర్పంచ్ నర్సింహరెడ్డి, నాయకులు మల్లేష్ గౌడ్, రవీందర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, మోహన్‌రెడ్డి, లక్ష్మయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంబిస్తున్న మేడ్చల్ మున్సిపల్ చైర్మన్ దీపికా నర్సింహరెడ్డి

## మేడ్చల్‌లో వైశ్య కార్పొరేషన్ సాధన ర్యాలీ




మేడ్చల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

**మేడ్చల్, ఆగస్టు 29. ప్రభాతవార్త ః**
ఆర్య వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మేడ్చల్‌లో ఆర్యవైశ్య సంఘం, వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో వైశ్య కార్పోరేసన్ సాధన ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం కార్యాలయం నుండి పట్టణ వీదుల్లో ర్యాలీ చేపట్టి మహాత్మగాంది విగ్రహానికి పూలమాల వేసి, అనంతరం తహసీల్దార్ శైలజకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పేద ఆర్యవైశ్యుల కోసం వెయ్యి కోట్లతో వైశ్య కార్పోరేషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు. వచ్చే ఎన్నికల మానిఫెస్టోల్లో అన్ని పార్టీల వారు ఆర్యవైశ్య కార్పోరేషన్ అంశాన్ని చేర్చాలని డిమాండ్ చేశారు. ఏ ప్రభుత్వం వచ్చినా తమ కార్పోరేషన్ కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నేతలు, సభ్యులు పాల్గొన్నారు.

## గురుకుల డిగ్రీ మహిళా కళాశాల ఆకస్మిక తనిఖీ



శామీర్‌పేటలోని టిఎస్ సాంఘీక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలను సందర్శించిన సెక్రటరీ నవీన్ నికోలస్,పాల్గొన్న తదితరులు

**శామీర్‌పేట, ఆగస్టు 29, ప్రభాతవార్త**
తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ మహిళా కళాశాలను రాష్ట్ర సెక్రటరీ నికోలస్ ఆకస్మికంగ సందర్శించి తనిఖీలు చేశారు. మంగళవారం శామీర్‌పేటలో ఉన్న తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల డిగ్రీ (జగద్గిరి గుట్ట–శామీర్‌పేట) కళాశాలను ఆయన ఆకస్మికంగ సందర్శించారు. కళాశాల లోని కంప్యూటర్ ల్యాబ్‌ను, ఫిజిక్స్ ల్యాబ్‌ను, బోటనీ ల్యాబ్‌ను సందర్శించి తనిఖీలు చేశారు. అదే విధంగ గ్రౌండ్ ఫ్లోర్,ఫస్ట్ ఫ్లోర్, సెకండ్ ఫ్లోర్, మెస్‌ను, లైబ్రరిని ఆయన పర్యటించి తనిఖీలు చేశారు. కళాశాల ప్రగతి విద్యా విషయాంశాలపై విద్యార్థులతో ఆయన చర్చించారు. ఆ తరువాత కళాశాల అధ్యాపకులతో చర్చించి సమస్యలు ఉంటే పరిష్కరిస్తామని తెలుపటం జరిగిందన్నారు. దీనిలో ఆ కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డి సేవా ట్రస్టు ద్వారా సీసీరోడ్డు నిర్మాణం



ఎదులాబాద్ వంజరివాడలో సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు మల్లికార్జున్‌రాజు, నవీన్ తదితరులు

**ఘట్‌కేసర్, ఆగస్టు 29, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ వంజరివాడలో మల్లారెడ్డి సేవా ట్రస్టు ద్వారా సిమెంట్‌రోడ్డు నిర్మాణం చేపట్టారు. బస్తీ‌లో రోడ్డు సరిగా ఉండకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతుండగా స్థానిక బీఆర్ఎస్‌పార్టీ నాయకుల విజ్ఞప్తి మేరకు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి సొంత నిధులతో ఇక్కడ రోడ్డు వేయిస్తున్నారు. మంగళవారం వంజరివాడలో జరుగుతున్న సిమెంట్‌రోడ్డు నిర్మాణ పనులను బీఆర్ఎస్‌పార్టీ నాయకులు పోతునక్ మల్లికార్జున్‌రాజు, సామల నవీన్, వెంకటేశ్, ఎముకె రాజు, చిన్న, కిషోర్, రాంనాథ్, సంజీవ, ఆముద సంతోష్‌లు పరిశీలించారు. ఈసందర్భంగా వంజరి నాయకులు మంత్రి మల్లారెడ్డి, సీఎంఆర్ హెల్త్‌సిటీ చైర్మన్ భద్రారెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఏఎన్ఎంల దీక్షకు సమగ్ర శిక్ష ఉద్యోగుల మద్దతు




దీక్షలో మాట్లాడుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్షులు

**కొడంగల్,ఆగస్టు 29ప్రభాతవార్త**
గతకొన్ని రోజులుగా తమ ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలంటూ నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న ఏఎన్ఎంలకు కొడంగల్ సమగ్ర శిక్ష ఉద్యోగులు మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా ఉద్యోగుల సంఘం గౌరవ అద్యక్షులు రాఘవేందర్ మాట్లాడుతు ప్రభుత్వం గత 20 సంవత్సరాలుగా సేవలందిస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల ఉద్యోగాలను రెగ్యూలర్ చేస్తామని హమీలు ఇస్తున్నా నేటికి అవి నెరవేరడం లేదన్నారు.వైద్య ఆరోగ్యశాఖ కాంట్రాక్ట్ ఉద్యోగాలుగా విద్యాశాఖలో పనిచేస్తున్న తమను కూడా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తు శ్రమ దోపిడికి పాల్పడుతున్నదని అన్నారు.బంగారు తెలంగాణాలోనైనా తమ ఉద్యోగ జీవితాలు బాగుపడుతాయనిఆశతో ఎదురు చూస్తున్నామని అన్నారు.కాంట్రాక్ట్ ఉద్యోగులను అందరిని రెగ్యులరైజ్ చేస్తామని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన సీఎం కేసీఆర్ తమను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం తమ సేవలను గుర్తించి కాంట్రాక్ట్ ఉద్యోగులు అందరిని రెగ్యూలరైజ్ చేస్తు కనీస వేతనం అమలు చేస్తు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో తెలంగాణా సమగ్ర శిక్ష ఉద్యోగులు శ్రీనివాస్,దస్తప్ప,వెంకటయ్య,జమీరొద్దిన్,కృష్ణలతో పాటు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## వాలొరంట్ ప్రీమియర్ ప్రారంభోత్సవానికి సిద్ధం

శామిర్‌పేట ఆగస్టు29,ప్రభాతవార్త : రైట్ గేమ్స్ నుండి ఎంతో ఎక్కువగా ఆశించబడుతున్న కొత్త పోటీదాయక రూపం అయిన వాలొరంట్ ప్రీమియర్ ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధం చేసుకొంది.వాలొరంట్ అనేది రైట్ గేమ్స్ నుండి 5వి5 క్యారక్టర్ ఆధారిత వ్యూహాత్మకమైన షూటర్ వాలొరంట్ యొక్క టీమ్ ఆధారిత పోటీదాయక వ్యవస్థగా ప్రీమియర్ ఉంటుంది.క్రీడను ఒక గొప్ప సంపూర్ణముగా అనుసంధానం చేస్తుంది.ఇప్పుడు ఆటగాళ్లు తమ స్వంత టీముల నుండి ఉండవచ్చు.మరియు నిర్ణీతమైన మ్యాపులపై వారం వారి మ్యాచ్‌ల సీరిస్‌లో పోటీ పడవచ్చు.తగినన్ని మ్యాచ్‌లు గెలిచినవారు చివరలో ప్లే ఆఫ్ లోకానికి తమ మార్గాన్ని చూసుకుంటారు.ఈ మోడ్ కొంతకాలం పాటు బీమా టెస్టింగ్ కోసం ఉంటూ వచ్చింది.ఇప్పుడు అంతిమంగా ప్రపంచ వ్యాప్తంగా ఆటగాళ్లందరికి అందుబాటులో ఉందని వెల్లడించింది.

## నూతన ఓటర్లకు హుస్నాబాద్‌లో క్రీడలు

**హుస్నాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త :** జాతీయ క్రీడాకారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని హుస్నాబాద్ నియోజకవర్గంలో పద్దెనిమిదేళ్ల నిండిన యువతీయువకులు నూతనంగా ఓటరు నమోదు ప్రక్రియలో పాల్గొన్నందుకుగాను మంగళవారం వారికి క్రీడలను ఆర్‌డివో బెన్‌షాలోమ్ నర్వహించారు. కార్యక్రమంలో డిఏవో హమ్మద్‌ఖాన్, తహసీల్దార్ రవీందర్ రెడ్డి, సిఐ ఎర్రల కిరణ్, ఎస్ఐ తోట మహేష్, క్రీడాకారులను బెన్‌షాలోమ్ అభినందించారు. కబడ్డీ,ఖోఖో, షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహించారు.

## యువత క్రీడల్లో రాణించేందుకు కృషి చేయాలి : ఎంపిపి సుదర్శన్ రెడ్డి



జాతీయ క్రీడా దినోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి.



జాతీయ క్రీడా దినోత్సవ క్రీడాపోటీల్లో క్రీడాకారులతో ఎన్‌వైకేఎస్ డైరెక్టర్ విజయరావు, జిల్లా స్పోర్ట్స్ అధికారి బల రామరావు తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 29, ప్రభాతవార్త:**
ప్రతి క్రీడాకారుడు మన రాష్ట్ర పేరును దేశ పేరును నిలబెట్టిన వారు మన రాష్ట్రంలో ఉండటం మనఅందరికి గర్వకారణమని ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం అంకుశాపూర్ పరిధిలోని ఏసీఈ ఇంజినీరింగ్ కళాశాలలో మేడ్చల్ జిల్లా స్పోర్ట్స్ ఆథారిటీ ఆధ్వర్యంలో మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా మంగళవారం ఛలో మైదాన్ జాతీయ క్రీడా దినోత్సవం 2023 వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డితో పాటు ఎన్‌వైకేఎస్ స్టేట్ డైరక్టర్ ఆర్. విజయరావు, జిల్లా స్పోర్ట్స్ బలరామరావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ మనం పుట్టేటప్పుడు ఎవరికి తెలపకుండా పుట్టిన మరణించేలోపు చరిత్ర సృష్టించే విధంగా మన జీవితం ఉండాలని అన్నారు. జీవితంలో మనకంటూ ఒక పేజీ ఉండాలని అన్నారు. దేశం గర్వించదగ్గ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్‌యని అన్నారు. యువత అసాంఘిక కార్యక్రమాల వైపు వెళ్లకుండా క్రీడల్లో రాణించేందుకు కృషి చేయాలని అన్నారు. క్రీడలతో అనేక ఉపయోగాలున్నాయని అన్నారు. సచిన్ అంటే క్రికెట్ అనే విధంగా టెండుల్కర్ పదో తరగతి పాస్‌కాకున్నా క్రికెట్‌లో చరిత్ర సృష్టించాడని అన్నారు. ఈ మధ్యకాలంలో ఒక సాధారణ ఆటో డ్రైవర్ కొడుకు మహ్మద్ సిరాజ్ క్రికెట్‌లో రాణించి అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడుతున్నాడని అన్నారు. మాలోత్ పూర్ణ, పడమటి అన్వితరెడ్డి వీరంతా చరిత్ర సృష్టించారని అన్నారు. యువత వీరిని ఆదర్శంగా తీసుకుని ఎదో ఒక క్రీడలో రాణించేందుకు కృషి చేయాలని అన్నారు. సమయాన్ని వృదా చేయకుండా చదువుతో పాటు ఆటలు ఆడాలని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వాలీబాల్, క్రికెట్, చెస్, క్యారమ్, కబడ్డీ తదితరక్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బహుమతులు, ప్రశంస పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌వైకేఎస్ స్టేట్ డైరక్టర్ ఎ. విజయరావు, ఎన్‌వైకేఎస్ అధికారి టి. ఎసయ్య, జిల్లా స్పోర్ట్స్ ఆథారిటి అధికారి బలరామరావు, కళాశాల ప్రిన్సిపాల్ బిఎల్. రాజు, పీవో. మల్లేశం, హెచ్‌వోడీ బాల శేఖర్, అధ్యాపకులు, దాదాపు 1500 మంది క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ సమావేశం దృశ్యం

## అక్కన్నపేట మార్కెట్ సబ్ యార్డుపై సమీక్ష

### -హుస్నాబాద్ మార్కెట్‌లో 2కోట్ల 50లక్షల ఆదాయం

**హుస్నాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో ఈ ఆర్థిక సంవత్సరము ఏప్రిల్ 2023 నుండి ఆగస్టు 2023వరకు 2 కోట్ల 50 లక్షల ఆదాయం సమకూరినట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడబోయిన రజినీతిరుపతిరెడ్డి వెల్లడించారు. అలాగే అక్కన్నపేట వ్యవసాయ మార్కెట్ సబ్‌యార్డు పనుల అభివృద్ధిపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామోజు రజాతకృష్ణమాచారి, హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజితవెంకన్న, మార్కెట్ కార్యదర్శి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ చిట్టాపూర్ గ్రామ అధ్యక్షుడిగా తీగల స్వామిగౌడ్



శాలువాలతో సన్మానిస్తున్న దృశ్యం

**దుబ్బాక (అక్బర్‌పేటభూంపల్లి), ఆగస్ట్ 29, ప్రభాతవార్త :** అక్బర్‌పేట భూంపల్లి మండలం చిట్టాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామా అధ్యక్షుడుగా తీగల స్వామిగౌడ్, ఉపాధ్యక్షుడుగా మంతూరి ప్రసాద్, క్యాషియర్‌గా మంతూరి బాబు, కార్యదర్శిగా జంగి బిక్షపతి, గ్రామా మహిళా అధ్యక్షురాలుగా బొల్లరం నర్సవ్వ, నగరం లక్ష్మి, పాలకవర్గసభ్యులను కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ మంగళవారం నియమించి, శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, గ్రామంలో అందరిని కలుపుకొని పార్టీ గెలుపు కోసం మా వంతుగా కృషి చేస్తామని తెలిపారు. గ్రామ అధ్యక్షుడిగా పాలకవర్గ సభ్యులుగా నియమించినందుకు గాను కాత్తి కార్తికకు, కాంగ్రెస్ పార్టీ పెద్దలకు గ్రామా కమిటీ సభ్యులకు కృతజ్ఞలు తెలిపారు. వీరి వెంట గుజ్జేటి బాలయ్య, బొల్లరం నరసింహులు, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## దుబ్బాక ఆత్మగౌరవ యాత్రకు 102వ రోజు

**దుబ్బాక, ఆగస్ట్ 29, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీతోనే దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ముత్యరెడ్డి ఆశయ సాధన కార్యక్రమంలో భాగంగా మంగళవారం దుబ్బాక పట్టణంలో లచ్చపేట వార్డులో ఆత్మగౌరవ యాత్ర 102వ రోజున చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాదయాత్ర నిర్వహిస్తూ ప్రజలతో ఆత్మీయంగా మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే దుబ్బాక నియోజకర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. అధికారం కోసం బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఎంతటికైన తెగిస్తారని, ప్రజల ఆవసరాలు కాదు వారికి పదవులే ముఖ్యమని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు తీసుకు వచ్చిందే కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఈ వచ్చె ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారి మేజార్టీతో గెలిపించాలను ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంగరి రవి, భూంపల్లి ఉపాధ్యక్షుడు గజబింకర్ అశోక్, కార్యదర్శి కోనపురం బాలు, సీనియర్ నాయకుడు పాతూరి వెంకటస్వామి గౌడ్, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న చెరుకు శ్రీనివాస్‌రెడ్డి



బైకు ర్యాలీగా వెళ్తున్న బిఆర్ఎస్ నాయకులు

## రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించాలి

### ఎంపిటిసిల రాష్ట్ర నాయకుడు దేవి రవీందర్

**కొండపాక, ఆగస్టు 29, ప్రభాతవార్త :** కేసీఆర్‌ను మూడవసారి సిఎంగా గెలిపించుకొని అభివృద్ధి సాధించుకుందామంటు భారీ బైకు ర్యాలీ నిర్వహించి కొండపోచమ్మకు మొక్కుకొని ముడుపులు కట్టామని ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ అన్నారు. మంగళవారం కుకునూరుపల్లి మండల కేంద్రం నుండి కొండపోచమ్మ దేవాలయం వరకు భారీ బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మూడవసారి భారీ మెజార్టీతో గెలుపొందాలని కొండపోచమ్మ దేవాలయంలో ముడుపులు కట్టినట్లు ఆయన వివరించారు. సీఎం కేసీఆర్ మూడవసారి గజ్వేల్ నియోజకవర్గం నుండి పోటీచేయడం ఇక్కడ ప్రజల ఆదృష్టమన్నారు. ఆడిగిన వెంటనే కుకునూరుపల్లి మండలం ఏర్పాటు చేసినందుకు మండల ప్రజలు రుణపడి ఉంటమన్నారు. కార్యక్రమంలో ఈజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కొల సద్గుణ రవీందర్, సర్పంచులు కిరణ్ కుమార్, కొల శ్రీనివాస్, తాడెం దశరథం, ఎల్లాయిగైడ సర్పంచ్ రాములు, పిటి వెంకటపూర్ సర్పంచ్ కనకయ్య, కొండపోచమ్మ దేవాలయ డైరెక్టర్ లక్ష్మణ్ రాజు, ఆత్మ కమిటీ డైరెక్టర్‌లు పాల శంకర్, మహేందర్, కనకయ్య, రమేష్‌రెడ్డి, నాయకులు తూం శ్రీకాంత్‌రెడ్డి, ఈగ స్వామి, కంకనాల మల్లేశం, కాస్గుల కర్ణాకర్, దేవి నర్సింలు, కర్ణాకర్, పల్లిపాటి రాజు, విజయ్, అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగడికిష్టాపూర్‌లో ఘనంగా అంతర్జాతీయ క్రీడా దినోత్సవం

**మర్కుక్, ఆగస్టు 29 (ప్రభాతవార్త):** అంతర్జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని అంగడికిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు స్థానిక ఎంపిటిసి గోలి నరేందర్ సుమారు రూ.20వేల ఖర్చుతో క్రీడా సామాగ్రిని, డైరీలను అందజేయగా జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డిలు 210 మంది విద్యార్థులకు టై, బెల్ట్, ఐడి కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని తెలిపారు. అంగడికిష్టాపూర్ పాఠశాలకు సహకారం అందిస్తున్న దాతల సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే విద్యార్థులకు ఉపన్యాసం, తెలుగు పద్యాలు, వ్యాసరచన పోటీలు నిర్వహించి ఇందులో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు స్థానిక సర్పంచ్ లక్ష్మీరాములుగౌడ్ తన సొంత ఖర్చులతో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ బాల్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఓంకార్ రాధాకృష్ణ, ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## లక్ష మెజార్టీతో కెసిఆర్‌ను గెలిపించుకుందాం

### -డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి

**ములుగు, ఆగస్టు 29 (ప్రభాతవార్త):** రానున్న ఎన్నికల్లో గజ్వేల్ నుండి మూడవసారి పోటీచేయనున్న సిఎం కెసిఆర్‌ను లక్ష మెజార్టీతో గెలిపించుకుందామని ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తూ ఆర్థికంగా ఆదుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేసిన పథకాలతో ప్రజలకు లబ్ధి చేకూరుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ 100 సీట్లు గెలవడంతో పాటు గజ్వేల్ నుండి కెసిఆర్ లక్ష మెజార్టీతో గెలిచి ముచ్చటగా మూడవసారి సిఎంకావడం ఖాయమన్నారు. అనంతరం మండల పరిధిలోని బహిలంపూర్ గ్రామానికి చెందిన వడ్ల వెంకటేష్‌కు సిఎం సహాయనిధి నుండి మంజూరైన రూ.60వేల చెక్కును బట్టు అంజిరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు దుంబాల లింగారెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ కోడూరు భూపాల్‌రెడ్డి, సత్తయ్యాచారి, శ్రీనివాస్‌గౌడ్, రవీందర్, శంకర్, నగేష్, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

**తొగుట, ఆగస్టు 29, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన కాసార్ల స్వామి బాధిత కుటుంబానికి దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అదేశాల మేరకు మంగళవారం మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కాసార్ల నర్సింలు బియ్యం అందజేశారు. నియోజకవర్గంలోని బాధిత కుటుంబాలకు శ్రీనివాస్‌రెడ్డి అండగా నిలుస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో రాజు, బిక్షపతి, మల్లేశం, భూపతి, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో సర్కార్ విఫలం : ఎంపిపి



ఘట్‌కేసర్ తహసీల్ కార్యాలయం ముందు ధర్నాలో మాట్లాడుతున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

**ఘట్‌కేసర్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు చేసిన వాగ్దానాలను విస్మరించి మోసపూరిత పాలన చేస్తుందని బీజేపీ రాష్ట్రకార్యవర్గసభ్యులు–ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ తహసీల్ కార్యాలయం ముందు మంగళవారం బిజెపి మేడ్చల్ జిల్లా ఎస్‌సీ మోర్చ అధ్యక్షులు కప్పరగళ్ల కరుణాకర్ ఆధ్వర్యంలో అర్హులైన ప్రతి కుటుంబానికి దళితబంధు, మూడెకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈధర్నాలో ఎంపిపి సుదర్శన్‌రెడ్డి నాయకులతో కలిసి బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మేడ్చల్ నియోజకవర్గంలో మంత్రి మల్లారెడ్డి అవినీతి సొమ్ముతో సొంతనిధులు అని చెప్పి సిసి రోడ్లు వేస్తున్నారని ఎంపిపి ఆరోపించారు. సీఎం కేసీఆర్ దళితునికే సీఎం పదవి ఇస్తామని, దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని హామీ ఇచ్చి మరచిపోయారని, దళితబంధు పథకాన్ని అర్హులకు అందకుండా మంత్రి మల్లారెడ్డి కొందరు ఏజెంట్ల ద్వారా ధరఖాస్తు చేయిస్తూ దళితులను మభ్య పెడుతున్నారని విమరి ్శంచారు. మంత్రి మల్లారెడ్డికి ఐదు సంవత్సరాలుగా గుర్తుకు రాని అభివృద్ధి ఇప్పుడు ఎన్నికల ముందు వచ్చి గ్రామాల్లో సీసీ రోడ్లు వేయిస్తూ, దేవాలయాలు, గోపురాలుచ షెడ్లు వేయించి ప్రజలను ఓట్ల కోసం మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. అవినీతి సొమ్ముతో మంత్రి సొంత నిధులంటూ పనులు చేయిస్తున్నారని ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఏడు మున్సిపాలిటీలు, మూడు కార్పొరేషన్లు, ఐదు మండలాలు ఉండగా దాదాపు లక్షలకు పైగా దళితులు ఉన్నారని వారిపై ప్రేమ అభిమానం ఉంటే అర్హులందరికి దళితబంధు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంతకు మందు ఘట్‌కేసర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి ఎంపిపితో పాటు నాయకులు పూలదండలు వేసి నివాళులు అర్పించి కొద్దిసేపు నిరసన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో దళితమోర్చ రాష్ట్ర నాయకులు స్కాలర్‌షిప్ కన్వీనర్ నాగరాజు, సర్పంచ్ ఏనుగు కావేరి మచ్చేందర్‌రెడ్డి, ఎంపిటిసి వెంకట్‌రెడ్డి, సీబీఎఫ్‌సీ సభ్యులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, మండలశాఖ అధ్యక్షులు చలువాది ప్రవీణ్‌రావు, ఉపాధ్యక్షులు సాల్వేరు రఘు, మండల దళితమోర్చ అధ్యక్షులు సంకు మల్లేశ్, ఉపసర్పంచ్ మాయ నరేశ్, మున్సిపల్ ప్రధానకార్యదర్శి బొక్క రవీందర్‌రెడ్డి, నాయకులు సగ్గు మోహన్‌రావు, శ్రీకాంత్, రవీందర్, వీరారెడ్డి, వీరేశ ం, శివనాయక్ తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ నల్ల రామచంద్రారెడ్డి

## తెలుగు భాషను రక్షించుకునే బాధ్యత పౌరులదే

**హుస్నాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త :** తెలుగుభాషాను పరిరక్షించుకునే బాధ్యత విద్యార్థులతోపాటు సమాజంలో పౌరులందరిపై ఉందని హుస్నాబాద్ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నల్ల రాంచంద్రారెడ్డి అన్నారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా మంగళవారం జాతీయసేవాపథకం ఆధ్వర్యంలో కళాశాలలో కార్యక్రమాన్ని నిర్వహంచగా అయన హాజరై గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సేవాపథకం కోఆర్డినేటర్ డి.కరుణాకర్, కవి తెలుగు ఆచార్యులు బూర్ల వెంకటేశ్వర్లు, పోగుల రాజేంద్రప్రసాద్, ఎస్.సదానందం, బి. లక్ష్మయ్య, ఎస్.కవిత, కె.స్వరూప, సంపత్, జి.కవిత పాల్గొన్నారు.

## సమైక్య పోరాటం చేయాలి

### -బిసి సంఘాల ఐక్య వేదిక నేతలు ఐలయ్య, భాస్కర్



సమావేశంలో ఐక్యతను చూపుతున్న బిసి సంఘాల నేతలు

**జగదేవ్‌పూర్, ఆగస్టు 29 (ప్రభాతవార్త):** రాష్ట్రంలో 60 శాతం ఉన్న బిసి కులాలు ఏకమై సమిష్టి పోరాటం చేయాల్సిన అవసరం ఉందని బిసి సంఘాల జేఏసీ నేతలు కామల్ల ఐలయ్య, గాడిపల్లి భాస్కర్ అన్నారు. మంగళవారం జగదేవ్‌పూర్ మండలకేంద్రంలో ఎస్‌వి ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటుచేసిన బిసి కులాల సమావేశంలో వారు మాట్లాడుతూ జనాభాలో ఎక్కువ శాతం ఉన్న బిసిలు ఏకం కావాలని, బిసిల హక్కులను సాధించుకోవాలంటే బిసిల ఐక్యత ఒక్కటే మార్గమని, రాజ్యాధికారం కోసం ఒకే గొడుగు కింద అన్ని సంఘాలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. బిసి కులాలు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగడంలేదని, రాజకీయంతో బిసిలకు రాజ్యాధికారం సాధ్యమవుతుందని అందుకోసం సమిష్టి యుద్ధం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

**బిసి కులాల ఐక్య వేదిక మండల కన్వీనర్‌గా బలరాం**

అంతకుముందు బిసి కులాల ఐక్యవేదిక మండల కన్వీనర్‌గా రాగుల బలరాంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించినందుకు బిసిల సమస్యలపై ఎప్పటకప్పుడు పోరాటం చేస్తూ హక్కుల సాధన దిశగా ముందుకెళ్తానని అన్నారు. అలాగే హడ్‌హక్ కమిటీ కో–కన్వీనర్‌గా మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రాగుల రాజు, కందుల బాలరాజు, వేణు, భూమయ్య, మల్లేశం, హరిప్రసాద్, వెంకటయ్య, శ్రీరాములు, యాదగిరి, బాల్‌నర్సయ్య, జహంగీర్, పాండుగౌడ్, వెంకట్‌గౌడ్, శ్రీనుగౌడ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జగదేవ్‌పూర్ మాజీ సర్పంచ్ కరుణాకర్, రజక సంఘం మండల అధ్యక్షుడు ఎల్లేశ్, ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షుడు బాలయ్య, ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు కిరణ్‌గౌడ్, నాయకులు గుంటుకు శ్రీనివాస్, మల్లేశం, రమేష్, బిక్షపతి, వివిధ కుల సంఘాల నాయకులు శ్రీనివాస్‌గౌడ్, భూమయ్య, బాలరాజు, యాదగిరి, రమేష్, సత్తయ్య, శ్రీనివాస్, బాలకిషన్, మలేశం తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

**సిద్దిపేట రూరల్, ఆగస్టు 29, ప్రభాతవార్త :** సమగ్ర శిక్షా ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టరేట్ సమీపంలో మంగళవారం సమగ్ర శిక్షా ఉద్యోగులు చేపట్టిన రిలే నిరాహార దీక్షకు అయన సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. తెలంగాణ వచ్చిన తర్వాత ప్రతి కాంట్రాక్టు ఉద్యోగిని రెగ్యులర్ చేస్తానని చెప్పిన సిఎం కెసిఆర్ పట్టించుకోవడం లేదన్నారు. సిఎం కెసిఆర్ ఇచ్చిన మాట ప్రకారం కాం ట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాల న్నారు. సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్‌చేసేవరకు బిజెపి అండగా నిలుస్తుందన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఎంతో ఉపయోగం

**మర్కుక్, ఆగస్టు 29 (ప్రభాతవార్త):** ముఖ్యమంత్రి సహాయనిధి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం నిరుపేద కుటుంబాలకు ఎంతో ఉపయోగపడుతుందని ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి అన్నారు. ఇప్పలగూడెం గ్రామానికి చెందిన పంబాల వెంకటస్వామి ఇటీవల ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం ఖర్చయిన పత్రాలను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంత్రి హరీష్‌రావు సహకారంతో మంజూరైన రూ.60వేల చెక్కును మంగళవారం ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డిలు లబ్దిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదల కోసం సిఎం రిలీఫ్‌ఫండ్ పథకాన్ని ఏర్పాటుచేసిన సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## గరీబోళ్ళ కన్నీటి గళం గద్దర్

### -అక్కన్నపేటలో గద్దర్ సంస్మరణసభ

**అక్కన్నపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త :** గరీబోళ్ళక కన్నీటి గళమని గద్దర్ అని నిరంతరం పేదప్రజల కోసం పాటను, మాటను అంకితం చేశాడని నవయుగ వైతాళికుడని కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్రప్రధాన కార్యదర్శి బూరం అభినవ్ అభివర్ణించారు.మంగళవారం అక్కన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గద్దర్ అభిమానులు సంస్మరణసభ నిర్వహించగా ఆయన హాజరు అయ్యారు.కార్యక్రమంలో అరుణోదయ నిర్మల,గజ్జెల వినోద,మంద మహేందర్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాజుల పూజ

**సిద్దిపేట రూరల్, అగస్టు 29, ప్రభాతవార్త:** సిద్దిపేట పట్టణంలోని హౌజింగ్ బోర్డు సమీపంలోని నాయకంనగర్‌లో శ్రావణ మాసం మంళవారం సందర్భంగా స్వయాంభూ రేణుకమాత దేవాలయంలో మహిళలు గాజుల పూజ ఘనంగా నిర్వహించారు. అలాగే పారాయణం చేశారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మహిళలకు గాయాలు

**చేర్యాల, ఆగస్టు 29, ప్రభాతవార్త :** చేర్యాల మున్సిపాలిటిలోని 3వవార్డు బురాన్‌మియా తోట కాలనీకి చెందిన తుమ్మ విజయ, తుమ్మ బాలవ్వ ఇద్దరు వారి కాలనీ నుండి నర్సయపల్లి–చేర్యాలకు వెళ్లె రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్తున్న క్రమంలో గుర్తు తెలియని ఓ ద్విచక్ర వాహనం ఇద్దరిని ఢీకొట్టడంతో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయని,గమనించిన స్థానికులు సిద్దిపేట ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షలు నిర్వహించ గా ఇద్దరికి తలకు, ఒకరికి కాలు విరిగినట్లు వైదులు తెలిపారన్నారు. విషయం తెలుసుకున చేర్యాల మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మంగలో చంటి వారిని పరామర్శించి, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి ఆర్థికసహాయం అందే విధంగా చూస్తానని హామి ఇచ్చారు.

## మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**కొహేడ, ఆగస్టు 29, ప్రభాతవార్త:** మున్నూరుకాపు కార్పొరేషన్ వెంటనే ఏర్పాటుచేయాలని నియోజకవర్గ మున్నూరుకాపు సంఘం కన్వీనర్ గాజుల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. రాష్ట్ర జనాభాలో 23 శాతం ఉన్న మున్నూరు కాపులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి మున్నూరుకాపుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం మంగళవారం తలపెట్టిన ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమ నేపథ్యంలో ముందస్తుగా మున్నూరుకాపు నాయకులు గాజుల వెంకటేశ్వర్లతోపాటు పలువురిని పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సంద ర్భంగా గాజుల వెంకటేశ ్వర్లు మాట్లాడుతూ మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి యేడాదికి రూ. 5 వేల కోట్ల నిధులు కేటాయించాలన్నారు. ఏరువాక పౌర్ణమిని మున్నూరు కాపు రైతు పండుగా ప్రకటించాలని, మున్నూరుకాపు బంధు ప్రకటించాలని, బీసీ డీ నుంచి బీసీ ఏ జాబితాలోకి మార్చాలని డిమాండ్ చేశారు.

## టెక్ టాలెంట్‌తో అధిక వృద్ధికి అవకాశం

శంషాబాద్ ఆగస్టు29,ప్రభాతవార్త : ఆన్‌లైన్ స్కిల్ గేమింగ్ పరిశ్రమ తెలంగాణలోని టెక్ టాలెంట్ ద్వారా అధిక వృద్ధికి అవకాశం ఉన్న రంగంగా పరి గణించబడుతుండగా ఆన్‌లైన్ స్కిల్ గేమింగ్ ఇండస్ట్రీ సామర్థ్యం మరియు పరిధిని ఆవిష్కరించడం సాంకేతికత విద్యార్థులు ,వృత్తినిపుణులతో ఒక అధ్యయనం పేరిట ఇటీవల ఒక నివేదికను విడుదల చేసింది.అధ్యయనాన్ని ఇ–గేమింగ్ ఫెడరేషన్ మరియు ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ సంయుక్తంగా నిర్వహించారు.ఈ అధ్యయనం టెక్నాలజీ సముదాయాలలో ఆన్‌లైన్ గేమింగ్ విభాగంపై వృద్ధి చెందుతున్న ఆసక్తిపై ప్రత్యేకమైన ఇన్‌సైట్లను అందిస్తుంది.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**శంషాబాద్ ఆగస్టు29,ప్రభాతవార్త :**
హామీదుల్లానగర్ గ్రామ సర్పంచ్ వట్టల సతీష్ యాదవ్ మండల పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దేవులపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్,బిజెపి పార్టీ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ చేరారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొడిగంటి చంద్రారెడ్డి సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథఖాలు ప్రవేశపెట్టిందని ఈ పథకాలకు ఆకర్షితులై ప్రజలు వివిధ పార్టీల నాయకులు స్వచ్ఛందంగా బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నానని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ మానరతమే ప్రజల ఆకాంక్షలు నేరవేరుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు నీరటీ రాజు ముదిరాజ్ సింగిల్ విండో చైర్మన్ దవణాకర్ గౌడ్,మంచిర్యాల మోహన్ రావు,నందిగామ రాజ శేఖర్న గౌడ్,గ్రామ కమిటీ అధ్యక్షుడు గడ్డం అశోక్ యాదవ్ ఉప సర్పంచ్ యాదగిరి మాధవి,యాదగిరి ,వార్డు సభ్యుడు మంచర్ల సురేందర్ నాయకుడు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారు హమిదుల్లా నగర్ గ్రామానికి చెందిన మల్లికార్జున యాదవ్,భాను ప్రసాద్ చారి,రాము యాదవ్,వెంకటేష్ ముదిరా జ్,వడ్డే రాజు,ఎండి కలీం,రమణారెడ్డి,భిక్షపతి, ఉమేష్,శ్రీకాంత్, నవీన్,ఆనంద్,అజయ్,భరత్,వెంగళ మహేష్,మహేందర్,ఉదయ్ కుమార్,మహేందర్,రాజు యాదవ్,కార్తీక్ ,దేవలపల్లి శ్రీకాంత్, చాకలి కుమార్,రమేష్,కావాలి జగన్ నరసింహ ,తదితరులు పార్టీలో చేరడం జరిగింది.

## వెంకటేశ్వర కళ్యాణ మండపాన్ని ప్రారంభించిన మహేష్ గౌడ్



**శంషాబాద్ ఆగస్టు29,ప్రభాతవార్త :**
శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో నూతనంగా నిర్మించిన సిఎస్ఎం,వారి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపాన్ని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్ మంగళవారం ప్రారంభించారు.టిఎన్జీవో కాలనీలోని వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద టిపిసిసి ఉపాధ్యక్షుడు సానెం శ్రీనివాస్ గౌడ్,తన సొంత డబ్బులతో నిర్మించిన కళ్యాణ మండపాన్ని మంగళవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.దాదాపు కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన కళ్యాణ మండపంలో వేద పండితులచే హోమం నిర్వహించి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు.స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకొని వచ్చి కళ్యాణ మండపంలో పూజలు చేశారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన తన పిల్లల జ్ఞాపకార్థం శ్రీనివాస్ గౌడ్ ఈ కళ్యాణ మండపాన్ని పేద ప్రజల కోసం నిర్వహించడం ఎంతో అభినందించేదగిన విషయమని మహేష్ గౌడ్ అన్నారు. మహేష్ గౌడ్‌తో పాటు టిపిసిసి ప్రధాన కార్యదరినశ ముద్దగొని వేణుగౌడ్,నందరాజు,జల్లపల్లి నరేందర్,తెలంగాణ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు లక్ష్మీనివాస్,సానేం అనిల్ గౌడ్,రాజు గౌడ్, పంజాల శ్రీనివాస్ గౌడ్,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పత్తిలో గులాబి రంగు పురుగు నివారణకు రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



రైతులకు మందులను పంపిణీ చేస్తున్న ఏవో వెంకటేశం

**షాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త :**
పత్తిలో గులాభి రంగు పురుగు నివారణకు రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి వెంకటేశం అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తిమ్మారెడ్డిగూడ గ్రామంలో జాగృతి ప్రాజెక్టు, వెల్స్పన్ ఆధ్వర్యంలో రైతులకు పత్తిలో వచ్చు గులాభి రంగు పురుగు యొక్క యాజమాన్య పద్దతుల గురించి రైతులకు వివరించారు. రైతులు విత్తిన 45రోజుల నుండి గులాభి రంగు పురుగు ఉనికిని గమనించడానికి లింగకర్షక బుట్టలు అమర్చి వరుసగా మూడు రోజులు బుట్టలలో 8 తల్లి రెక్కల పురుగులు పడడం గమనించిన 10శాతం గుడ్డిపూలు 10శాతం పురుగు ఆశించన కాయలు గమనించిన వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టే విధానాన్ని రైతులకు క్లుప్తంగా వివరించారు. ఈకార్యక్రమంలో ఎల్‌డిసి ఉపేందర్‌రెడ్డి, సర్పంచ్ శకుంతలపాండు, రైతులు ఉన్నారు.

## ప్లాట్లు కబ్జా చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి



తమ కాలనీలోని మూడు ప్లాట్లను కబ్జా చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని మోకిల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన ఎస్సీ కాలనీవాసులు

**శంకర్‌పల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త:** శంకర్‌పల్లి మండలం మోకిల గ్రామంలో చిట్టెంపల్లి సామయ్య దౌర్జన్యం చేస్తూ తమ కాలనీలోని మూడు ప్లాట్లను కబ్జా చేస్తున్నారని ఎస్సీ కాలనీవాసులు మంగళవారం మోకిల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నెంబర్ 31లో 5 నుంచి 6 ఎకరాల భూమిని కొనుగోలు చేసి వంద గజాల ప్లాట్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఆ ప్లాట్లను ఎస్సీ కాలనీలో లబ్దిదారులకు అందజేయడం జరిగిందని వారు తెలిపారు. కాగా వాటిలో మూడు ప్లాట్లు మిగిలి ఉండడంతో ఆ ప్లాట్లు తనవని, అక్కడికి ఎవరు వెళ్లకూడదని సామయ్య దౌర్జన్యం చేస్తున్నారని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. తాను పోలీసునని, తనను ఎవరు ఏమీ చేయలేరని బెదిరిస్తున్నారని వారు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్లాట్లు కబ్జా చేస్తున్న సామయ్యపై తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ మేరకు మోకిల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## కాంగ్రెస్‌ను విమర్శించే హక్కు ఎమ్మెల్యే యాదయ్యకు లేదు

**శంకర్‌పల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త:** కాంగ్రెస్ కార్యకర్తలు వేసిన ఓట్లతో గెలిచి శాసనసభలోకి అడుగు పెట్టిన కాలే యాదయ్య కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ చేవెళ్లలో జరిగిన ఎస్‌సి, ఎస్‌టి డిక్లరేషన్‌పై ఆయన మాట్లాడడం హాస్యాస్పదం అన్నారు. కాంగ్రెస్ పార్టీ గుర్తుతో గెలిచి అధికార బారాసలోకి వెళ్లిన యాదయ్యకు ఈసారి ఎన్నికల్లో ప్రజలే గుణపాఠం చెబుతారని అన్నారు. కాంగ్రెస్‌లో పలు రకాల పదవులు అనుభవించి బారాసలో చేరడం సిగ్గుచేటని అన్నారు. బారాస ఎన్నికల హామీలో ప్రకటించిన మేరకు దళితుడికి ముఖ్యమంత్రి పదవి, మూడు ఎకరాల భూమి పంపిణీ ఏమైందని ప్రశ్నించారు. విలువైన రంగారెడ్డి జిల్లా భూముల అమ్మకంతో వచ్చిన సొమ్మును జిల్లా అభివృద్ధికి ఏవిధంగా ఖర్చు చేశారో తెలుపాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబ పాలన, చేవెళ్లలో ఎమ్మెల్యే యాదయ్య కుటుంబ పాలనను గద్దె దించే వరకు కాంగ్రెస్ కార్యకర్తలు పోరాటం చేస్తారని అన్నారు.

# గోలి శ్రీనివాస్‌రెడ్డికి శుభాకాంక్షలు వెల్లువ



. రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డిని సన్మానిస్తున్న నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి



శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న తలకొండపల్లి నాయకులు

**ఆమనగల్లు మండలం..**

**ఆమనగల్లు, ఆగస్టు29, ప్రభాతవార్త:** రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్‌గా గోలి శ్రీనివాస్‌రెడ్డిని ప్రభుత్వం నియమించింది. సోమవారం రోజున గోలిని నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఫుడ్ కమీషన్ చైర్మన్‌తోపాటు 5గురు సభ్యులు ఉంటారు. కాగా ప్రస్తుతం ప్రభుత్వం విడుదల చేసిన జీవోలో చైర్మన్‌గా గోలికి అవకాశం కల్పించిన ప్రభుత్వం అతనితోపాటు మరొక్కరికి సభ్యుడిగా అవకాశం కల్పించారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన గోలి శ్రీనివాస్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి విశేష సేవలందించారు. పార్టీలో అజాతశత్రువుగా పేరుగాంచిన గోలి శ్రీనివాస్‌రెడ్డి కల్వకుర్తి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే టిక్కెట్ రేసులో ఉన్నారు. దశాబ్ద కాలంగా ఎలాంటి పదవులు లేకుండానే బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న గోలి ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేసిన గుర్తింపు పొందారు. కల్వకుర్తి నియోజకరవర్గంలో గోలి శ్రీనివాస్‌రెడ్డిది తనదైన ముద్ర బలంగా ఉంది. కాగా ఫుడ్ కమీషన్ చైర్మన్ పదవితో ఆయనకు సరైన గుర్తింపు లభించిందని పలువురులు అభినందించారు. అన్ని మండల కేంద్రాలలో పార్టీ శ్రేణులు సంబురాలు చేసుకున్నారు. రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్‌గా నియమితులైన గోలి శ్రీనివాస్‌రెడ్డిని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, జీఎస్ఆర్ సేన ప్రతినిధులు, అభిమానులు అభినందన వెల్లువలు కురిపించారు. మంగళవారం కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్మన్ ఎడ్మ సత్యంతో కలిసి ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి భారీ గజమాలతో సత్కరించారు. ఆయన వెంట పలువురు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సయ్యద్ ఖలీల్, సురమళ్ళ సుభాష్, సైదులుగౌడ్, జహంగీర్, చలీచీమల సతీష్, నాగిళ్ళ తిరుపతయ్య, జంతుక కిరణ్, ఉన్నారు.

**తలకొండపల్లి మండలం....**

**తలకొండపల్లి ఆగస్టు29,ప్రభాతవార్త :** బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలీ శ్రీనివాస్ రెడ్డిని ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్‌గా నియమించారు .మంగళవారం ఈ సందర్భంగా గోలీ శ్రీనివాస్ రెడ్డి వారి నివాసంలో తలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి,తదితరులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఆయనను కలిసినవారిలో ఎదుల రాజు,కొల అశోక్,శాంరెడ్డి, అనంత రాములు, రాజవర్ధన్ రెడ్డి,నవీన్ రెడ్డి,వెంకట్ రెడ్డి,శ్రీకాంత్, సందీప్ పాల్గొన్నారు.

**కడ్తాల్ మండలం..**

**కడ్తాల్,ఆగస్టు 29 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డిని హైదరాబాద్‌లో వారి నివాసంలో కడ్తాల్ మండల జడ్పీటిసి దశరథ్‌నాయక్, మండల పార్టీ అధ్యక్షులు కంబాల పరమేష్ ఆధ్వర్యంలో కడ్తాల్ మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు కలిసి శాలువా కప్పి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి బావండ్లపల్లి ఆనంద్, ఎంపిటిసిలు లచ్చిరాం నాయక్, ప్రియా రమేష్, టిఆర్ఎస్‌వి కల్వకుర్తి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి పాత్లావత్ సుమన్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ అన్మాస్‌పల్లి గ్రామ అధ్యక్షులు క్యాతిక మహేష్ యాదవ్, జిఎస్ఆర్ యువసేన కడ్తాల్ మండల అధ్యక్షులు మాదారం మహేష్‌గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, లింగంపల్లి రాజు, అంజినాయక్, మణికంఠ పాల్గొన్నారు.

**మాడ్గుల మండలం..**

**మాడ్గుల,ఆగస్టు29,ప్రభాతవార్త:**-తెలంగాణ రాష్ట్ర ఫుడ్‌కమిషన్ చైర్మెన్‌గా నూతనంగా ఎన్నికైన గోలి శ్రీనివాస్‌రెడ్డిని మాడ్గుల మండల బిఆర్ఎస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు,కలకొండ ఎంపిటీసీ సభ్యులు ఎమిరెడ్డి జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ ఉద్యమ నాయకులను గుర్తించి విడుతల వారిగా ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు వైస్‌ఎంపిపి శంకర్‌నాయక్,ధర్మారెడ్డి,కల్లు రాజవర్ధన్‌రెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి,సర్పంచ్ జంగయ్య,తిర్మల్‌రెడ్డి, సుభాష్, చల్లమందగౌడ్,రాజుగౌడ్ తదితరులు గోలి శ్రీనివాస్‌రెడ్డిని అభినందించారు.



ఫుడ్ కమిషన్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డిని కడ్తాల్ ప్రజా ప్రతినిధులు సన్మానించి శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం



గోలిని అభినందిస్తున్న నాయకులు

# ప్రజావ్యతిరేక విధానాలు అవలంబించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

## - టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్

**కొందుర్గు, ఆగస్టు 28, (ప్రభాతవార్త) :**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభించిన ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి చైతన్య పర్చాల్సిన సమయం అసన్నమైందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి షాద్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జ్ వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రేగడిచిల్కమర్రి గ్రామంలో పీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల పై తిరగబడుదాం... తరిమి కొడదాం అనే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం నల్లధనాని వెలికి తీసి పేదల ఖాతాల్లో 15 లక్షలు జమ చేస్తామని చెప్పి మోసం చేసిందన్నారు. ఇంకా బ్యాంకులో అప్పులు తీసుకొని విదేశాలకు పారిపోయిన వారి అప్పులను మాఫీ చేసిన ఘనత కేంద్ర ప్రభుత్వానికే దక్కిందన్నారు. తెలంగాణలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందన్నారు. దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి మాట తప్పి ఉన్న భూములను కార్పోరేట్ సంస్థలకు అమ్ముకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎ.కృష్ణారెడ్డి, నాయకులు పురుషోత్తంరెడ్డి, జితేందర్‌రెడ్డి, మల్లేష్‌గౌడ్, జాకారం శేఖర్, చలివేంద్రపల్లిరాజు, సత్యంరెడ్డి, బొట్టు శ్రీను, సీతారాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న వీర్లపల్లి శంకర్.

## ఉపాధీ హామీ మెట్స్‌ను ఫీల్డ్ అసిస్టెంట్లుగా నియమించాలి



**తలకొండపల్లి ఆగస్టు29,ప్రభాతవార్త :**
ఉపాధి హామీ పథకంలో సీనియర్ మెట్స్‌గా పనిచేస్తున్నా వారిని ఫీల్డ్ అసిస్టెంట్లుగా నియమించాలని పలువురు డిమాండ్ చేశారు.మంగళవారం తలకొండపల్లి మండల మండలంలోని గ్రామపంచాయతీలలో గత ఐదు సంవత్సరాల నుండి ఎటువంటి జీతం లేకుండా ఉపాధి హామీ పథకంలో సీనియర్ మేట్స్‌గా పని చేస్తున్న వారు ఎంపిపి ,ఎంపిడివో,ఎంపివోలకు వినతిపత్రం అందజేశారు.వారి డిమాండ్‌లను తీర్చిచాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సీనియర్ మేట్స్ పాల్గొన్నారు.

## వికసించిన మానవత్వం



బాధిత కుటుంబానికి సహాయం అందజేస్తున్న నాగిళ్ళ జగన్

**ఆమనగల్లు, ఆగస్టు29, ప్రభాతవార్త:**
బాధిత కుటుంబాలకు చేయూతనిందించి మానవత్వం ప్రదర్శించారు పలువురు సహృదయులు. ఆర్థిక సహాయం చేసి ఓదార్చి ఆదర్శంగా నిలిచారు. ఆమనగల్లు పట్టణంలోని శివాలయనగర్ కాలనీలో వస్పుల బాల్‌జంగయ్య భార్య మంజుల అనారోగ్యంతో కన్నుమూసింది. పేద కుటుంబం కావడంతో కొంత ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న ఉప్పల ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్, తలకొండపల్లి జడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ చలించి ఆర్థిక సహాయం చేశారు. మంగళవారం పట్టణానికి చెందిన నాగిళ్ళ జగన్ (ఎన్ఎస్ఆర్)తో పంపించగా, మంగళవారం జగన్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఉప్పల సాయాన్ని అందజేశారు. అలాగే జంగరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎండి అన్సామియా దయాలసిస్ సమస్యతో బాధపడుతుండగా, కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉప్పల గబ్బర్‌యాదవ్ సౌహృదయంతో ఆర్థిక సహాయం చేసి ఆదర్శంగా నిలిచాడు.

## కల్వకుర్తి టికెట్‌పై ఆలోచించాలి



**తలకొండపల్లి ఆగస్టు29,ప్రభాతవార్త :**
కల్వకుర్తి శాసనసభ బిఆర్ఎస్ పార్టీ టికెట్‌పై అధిష్టానం ఆలోచించాలని కోరుతూ మంగళవారం తలకొండపల్లి మండలంలోని పలువురు పార్టీలకు చెందిన నాయకులు సమావేశం అయ్యారు.వెంకట్రావు పేట గ్రామపంచాయతీ పరిధిలో గల పద్మా గార్డెన్‌లో గత ఎన్నికల్లో జడ్పిటిసి ఉప్పల వెంకటేష్‌కు మద్దతు పలికిన పలువురు నాయకులు సమావేశమై ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డికి టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.గత ఎన్నికల్లో తాము ఉప్పల వెంకటేష్‌కు మద్దతు పలికినప్పటికి తమతో సంప్రదించకుండానే బీఆర్ఎస్ పార్టీలో చేరడం అన్యాయమని వారు కోరారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ వైస్ చైర్మన్ బాలజీ సింగ్,మాజీ ఎంపిపి లక్ష్మీదేవి రాఘురాములు,కడ్తాల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరసింహ,ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,నాయకులు శ్రీనివాస మూర్తి,వెంకటరామిరెడ్డి,రమేష్ యాదవ్,జోగు రమేష్,శ్యాంసుందర్ రెడ్డి,అంబాజీ,రేణురెడ్డి,కృష్ణ,తదితరులు ఉన్నారు.

## గురుకుల మహిళ డిగ్రీ కళశాలలో సీట్లు బర్తీకి స్పాట్ అడ్మిషన్‌లకు దరఖాస్తులు

### -కళశాల ప్రిన్సిపాల్ డా.కె. శ్రీనివాస్ శర్మ

**మొయినాబాద్ అగస్టు 29, ప్రభాతవార్త :**
తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళశాలలో డిగ్రీ కోర్సుల్లో మిగిలిన సీట్లను భర్తి చేయడానికి స్పాట్ అడ్మీషన్‌లకు ధరఖాస్తు కోరుతున్నారు, బుదవారం మొయినాబాద్ మండల పరిధిలోని ఎత్బార్‌పల్లి గ్రామ రెవెన్యూలోగల తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళశాలలో మిగిలిన కోర్సులు బి.ఎసీ, ఎంపీఎసీ,ఎం.ఎస్.సి.ఎస్, గ్రూప్‌లు, బీ.కాం, బి.ఎ, ఎచ్ఈపి, తధితర గ్రూపుల్లో సీట్లను భర్తి చేయడానికి బుదవారం ఉదయం 9:30 నిమిషాలకు అసక్తి కలిగిన విద్యార్దులు తల్కోట్ట రెవెన్యూలోగల ఎస్.వి ఇంజనీరింగ్ కళశాలలో స్పాట్ అడ్మిషన్‌లు నిర్వహిస్తున్నట్లు వికారాబాద్ మహిళ డిగ్రీ కళశాల ప్రిన్సిపాల్ డా.కె. శ్రీనివాస్ శర్మ ఓ ప్రకటనలో తెలిపారు, కాగ అసక్తి కలిగిన విద్యార్దులు, వారియొక్క సర్టిఫికెట్‌లు ఎస్.ఎస్.సీ, ఇంటర్, మెమోలు, కుల ధ్రువీకరణ పత్రాలు, 10వ తరగతి బోనాఫైడ్, టీసి, ఆధార్ కార్డు, 5 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో హజరైన వారికి స్పాట్ అడ్మిషన్‌లు పోందుతారని తెలిపారు, ఈ సందర్భంగా ప్రన్సిపాల్ మాట్లాడుతూ ఆయా కులాల కెటగిరిలో ఖాలీగా ఉన్న సీట్లను భర్తి చేస్తున్నట్లు తెలిపారు, అడ్మిషన్ పోందిన వారికి ఉచ్చితంగా పోషికాహారం, వసతి, పుస్తకాలు, స్టేషనరి, దుస్తులు, గురుకుల సోసైటి సమకురుస్తుందన్నారు, డిగ్రీ పూర్తి అయిన అనంతరం ప్లేస్‌మెంట్ అవకాశాలు కూడ కల్పిస్తున్నట్లు తెలిపారు, ప్రతి పేద విద్యార్థికి ఇదోక చక్కటి అవకావంగా తీసుకోని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పేదలకు వరంగా సిఎం రిలీఫ్ ఫండ్



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న చైర్‌పర్సన్

**కొత్తూర్, ఆగస్టు 29. ప్రభాతవార్త :**
పేదలకు ఆపద సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ అండగా ఉందని మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్ అన్నారు. కొత్తూర్ మున్సిపాలిటీకి చెందిన లక్ష్మికి సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.50వేల రూపాయల విలువ గల చెక్కును మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్ మంగళవారం అందజేశారు. లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్, ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా ఆయన ప్రత్యేక చొరవతో మంజూరైన చెక్కును బాధితునికి అందజేశారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ.... పేదరికంలో ఉండి, అనారోగ్యం, ప్రమాదాల బారినపడి వైద్యం చేయించుకోలేని పరిస్థితి ఉన్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయుక్తంగా మారిందన్నారు. ప్రజాసంక్షేమం పాటుపడుతున్న ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటుందన్నారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మెన్ డోలి రవీందర్, ఎంపీటీసీ కృష్ణయ్య, కౌన్సిలర్స్ కమ్మరి జయమ్మ, జనార్దన్‌చారి, బ్యాగరి ప్రసన్నలతయాదయ్య, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గోవింద్‌రెడ్డి, యాదయ్య, కరోళ్ల లక్ష్మయ్య, జహంగీర్, విజయ్ తదితరులు ఉన్నారు.

## ఆశావర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి : సిఐటియు

### -మంత్రి సబితారెడ్డికి ఆశావర్కర్‌ల వినతి

**కందుకూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త:**
ప్రజా రోగ్యమే పరమావదిగా పనిచేస్తున్న అశావర్కర్‌లన్యాయమైన కోర్కెలను తీర్చాలని డిమాండ్ చేస్తు కందుకూరు, మహేశ్వరం మండలాల అశావర్కర్‌లు మంత్రి క్యాంపు కార్యాలయానికి తరలివెల్లి మంత్రి సబితాఇంద్రారెడ్డిని కలసి వినతి పత్రాన్ని అందించారు. మంగళవారం సిఐటియు అద్వర్యంలో అశావర్కర్‌లు పెద్దఎత్తున తరలివెల్లి తమ గోడును వెల్లబోసుకున్నారరు. సంవత్సరాల కాలంగా ఉద్యోగులతో సమానంగా అశా వర్కర్‌లు పనిచేస్తున్నారన్నారు. కరోనా వంటి ఖఠిన సమయంలో అశావర్కర్‌లు తమ ప్రాణాలనుపనంగా పెట్టి కుటుంబాలకు దూరంగా ఉంటు ప్రజా సేవ చేశారన్నారు. ఈరోజు గ్రామంలో అశావర్కర్ల సేవలు అనిర్వచనీయమని టార్గెట్‌కు మించి 24 గంటలు పనిచేస్తున్నారని సిఐటియు నాయకులు పేర్కొన్నారు. ఈవిషయాన్ని గుర్తించి ప్రభుత్వం అశావర్కర్‌లను రెగ్యులరైజ్ చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని పదోన్నతులు ఇవ్వాలని పనిభారం పెరిగినందున అదనపు సిబ్బందిని సమకూర్చాలని ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే అన్ని రకాల అవకాశాలను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై మంత్రి సానుకూలంగా స్పందించారని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడం జరుగుతుందని చెప్పినట్లు వారు పేర్కొన్నారు.

## 2వ విడుత గొర్రెల పంపిణీ చేపట్టాలి

**కొడంగల్,ఆగష్టు 29ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం గొర్రెకాపర్లు తమ వాటా ధనం చెల్లించిన వారందరికి తక్షణమే 2వ విడుత గొర్రెల పంపిణీ చేయాలని కొడంగల్ తాలూకా యాదవ సంఘం నాయకులు మన్నె బస్వరాజ్‌యాదవ్,పోలేపల్లి వెంకటయ్యయాదవ్,నందిగామ అజయ్‌యాదవ్‌లు ప్రభుత్వాన్ని కోరారు.మంగళవారం వారు కొడంగల్‌లో విలేకరులతోమాట్లాడుతు గొర్రెల కాపరులు తమ వాటా ధనం చెల్లించి 4 నెలలు గడుస్తున్నా గొర్రెలను పంపిణీ చేయకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.గొర్రెల పంపిణీలో ప్రభుత్వం వివక్ష చూపడం తగదన్నారు.చాలామంది గొర్రెల కాపర్లు అప్పులు తెచ్చి ప్రభుత్వానికి చెల్లించిన కొంతమందికి గొర్రెలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.పంపిణీ చేసిన గొర్రెలు నాణ్యతలేని గొర్రెలను ఇవ్వడం జరుగుతుందని,ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే అందరికి గొర్రెల పంపిణీ చేయాలని కోరారు.అలాగే వర్షాకాలం సీజన్ ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా నేటికి జీవాలకు మందులు పంపిణీ చేయడం లేదన్నారు.సమావేశంలో యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న యాదవ సంఘం నాయకులు

## మున్సిపల్‌లో మంత్రి మల్లారెడ్డి చొరవతో సిసి రోడ్లు



శివారెడ్డిగూడలో సిసిరోడ్డు పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ వైస్‌చైర్మన్ మాదవరెడ్డి, బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

**ఘట్‌కేసర్, ఆగస్టు 29, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ పట్టణాభివృద్ధికి రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి ఎంతగానో తోడ్పాటును అందిస్తున్నారని మున్సిపల్ వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడ మారుతీనగర్ సమీపంలోని ముస్లీం ఈద్గా వద్ద జరుగుతున్న సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం ఆయన మునిస్పల్ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లతో కలిసి పరిశీలించారు. మల్లారెడ్డి తన సేవా ట్రస్టు ద్వారా ఇక్కడ సొంత నిధులు కేటాయించి సిమెంట్‌రోడ్డు వేయిస్తున్నారని వారు తెలిపారు. పట్టణంలోని పలు కాలనీలకు, దేవాలయాల ఆవరణల్లో సిసి రోడ్డు వేయించిన మంత్రికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు బండారి అంజనేయులు, బేతాల నర్సింగ్‌రావు, కోఆప్షన్‌సభ్యులు ఎస్‌కె.శౌకత్‌మియా, జామా మస్జీదు కమిటీ అధ్యక్షులు సయ్యద్ అబ్దుల్ అజీజ్, నాయకులు అయూబ్, ఖలీల్, కిరణ్, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుబాష గొప్పతనాన్ని అందరూ పాటించాలి



తెలుగుబాషపై వివరిస్తున్న ఉపాధ్యాయుడు వీరప్ప

**దోమ.ఆగష్టు 29 ప్రభాతవార్త :** తెలుగుబాష గొప్పతనాన్ని అందరు పాటించి,దేశబాషలందు తెలుగులెస్స అని అందరు గౌరవించుకోవాలని దొంగయెన్కెపల్లి పాఠశాల ఉపాద్యాయుడు వీరప్ప పేర్కొన్నారు. మంగళవారం నాడు పాఠశాల ఆవరణలో తెలుగుబాష దినోత్సవం జరిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిడుగు రామమర్తి జన్మదినం పురస్కరించుకొని ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు.అలాగే మేజర్ ధ్యాన్‌చంద్ జన్మదిన సందర్భముగ పాఠశాల ఆవరణలో క్రీడా దినోత్సవం జరుపడం జరిగిందని తెలిపారు.రోజు ఆటపాటల ద్వారా చక్కటి వ్యాయామం,ఆరోగ్యం లబిస్తుందని ఆటలు ఆడి ధ్యాన్‌చంద్ లాంటి క్రీడాకారులు తయారు కావాలని విద్యార్థులకు సూచించారు.మాతృబాషాలో విద్యాబోదన చేయడం ద్వారా విద్యార్థులు పరిపూర్ణంగా విద్యను నేర్చుకుంటారని అన్నారు.ప్రాథమికంగా విద్యను మాతృబాషలోనే కొనసాగించాలని గుర్తు చేశారు.ఉపాద్యాయులు మల్లమ్మ,ఖదీర్,విద్యార్థులు పాల్గోన్నారు.

## శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయంలో అన్నదానం



శామీర్‌పేటలోని శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం జరిగిన దృశ్యం

**శామీర్‌పేట, ఆగస్టు 29, ప్రభాతవార్త**
శామీర్‌పేటలోని శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం అన్నదాన కార్యక్రమం జరిగింది. శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు భారీ సంఖ్యలో విచ్చేసి దర్శించుకున్నారు.ఆ తరువాత అన్నదాన కార్యక్రమం జరిగింది. శామీర్‌పేట లోని రాయి చెన్ని కంపెనీకి చెందిన దిలీప్, కౌతుల్, పుంతి వర్మన్, తుర్కపల్లికి చెందిన నేమూరి రాజుగౌడ్ దంపతులు,వారి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో పలువురు భక్తులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, వివిధ ప్రాంతాలకు చెందిన వారు, రాజీవ్‌రహదారిన వెళుతున్న వారు పలువురు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

## ఈవీఎం,వివిప్యాటట్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి : కలెక్టర్ నారాయణ రెడ్డి



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** వికారాబాద్ పట్టణ కేంద్రంలోని ఈవీఎం,వివిప్యాట్ గిడ్డంగి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఈవీఎం,వివి ఫ్యాట్ గిడ్డంగి భవనం, పరిసర ప్రాంతాలను పరిశీలించి పలు సూచనలు చేశారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ బీఆర్ఎస్ కార్యకర్తలకే



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

**షాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలన్ని బీఆర్ఎస్ కార్యకర్తలకే ఇస్తామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మంగళవారం షాబాద్ మండల పరిధిలోని కొమరబండ, రేగడిదోస్వాడ గ్రామాల మధ్య వాగుపై రూ.5కోట్ల సీఆర్ఆర్ నిధులతో నిర్మించనున్న బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కేసీఆర్ ప్రభుత్వం అందిస్తున్న దళితబంధు, గృహాలక్ష్మి, బీసీబంధు వంటి సంక్షేమ పథకాలను నిక్కార్సయిన బీఆర్ఎస్ కార్యకర్తలకే ఇస్తానన్నారు. దున్నపోతుకు గడ్డి వేసి బర్రెకు పాలు పితికితే వస్తాయా అన్నారు. రాబోయే మూడు నెలల్లో ఎన్నికలు వచ్చే అవకాశముందని పార్టీకి పనిచేసే వారికే సంక్షేమ పథకాలు ఇస్తానని తెల్చిచెప్పారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య ఎమ్మెల్యేగా ఒక వారధిగా ఉన్నానని వారికి న్యాయం చేయాల్సిన బాధ్యత నాపై ఉందన్నారు. అందరూ చెప్పింది వింటాను కానీ నాకు తొచిందే చేసానని ఎమ్మెల్యే అన్నారు.

## రైతులకు చట్టంపై అవగాహన



మాట్లాడుతున్న చీఫ్ లీగల్ డిఫెన్స్ టీ.వెంకటేష్

**ధారూర్ ఆగస్టు29,ప్రభాతవార్త :** రైతులు చట్టంపై అవగాహన కలిగి ఉండాలని చీఫ్ లీగల్ డిఫెన్స్ టి.వెంకటేష్ అన్నారు.మండల కేంద్రంలోని ధారుర్ రైతు వేదికలో మంగళవారం రైతులకు ఉచిత చట్టంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతులకు ఎటువంటి నష్టం కలిగిన కోర్టు తరుపున సహాయ సహకారములు ముందుంటానన్నారు.మహిళలకు గృహ హింస చట్టంపై కూడా మహిళలకు జరుగుతున్న అన్యాయంపై అన్ని విధాలుగా ఉచిత సహాయ సహకారం ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ ,దారుర్ సర్పంచ్ చంద్రమౌళి, మండల రైతు బంధు అధ్యక్షుడు వెంకటయ్య,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అంజయ్య,అవుస్‌పల్లి ఉప సర్పంచ్ సుధాకర్ ,పిఏసిఎస్ డైరెక్టర్ సుధాకర్ గౌడ్,ఏఈఓ సంజు,రాథోడ్, రైతులు పాల్గొన్నారు.

## తాండూరులో గ్రీన్ ఇండియా ఛాలెంజ్



**తాండూరు టౌన్ ఆగస్టు29,ప్రభాతవార్త :** తెలుగు భాష ,జాతీయ స్పోర్ట్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎంపి జోగినిపల్లి సంతోష్ కుమార్ గ్రీన్ ఇండియా చాలెంజ్ పిలుపుమేరకు తాండూరు మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి ,పీపుల్‌సన డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల వరలక్ష్మీ ,ప్రోగ్రాం కన్వీనర్ కెవిఎం వెంకట్,ప్రిన్సిపల్ స్వప్న ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి మంగళవారం తాండూరులోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల బాలుర పాఠశాల ఆవరణలో 29 మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ స్వప్న ఉపాధ్యాయులు,దేవయ్య,నరేష్,జంగయ్య,కృష్ణవేణి,శ్రీనివాస్, బసంత్ రెడ్డి,రామలింగం,సంధ్యారాణి గీతారాణి,అనిత,స్వప్న గీతా బాయ్,చందన జ్యోతి మధు,విద్యార్థులు,పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం : సంజీవరెడ్డి

**బోడుప్పల్, ఆగస్టు 29 (ప్రభాతవార్త) :** పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని బిఆర్ఎస్ బోడుప్పల్ నగర అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి అన్నారు. బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని 26 డివిజన్ వీరారెడ్డి కాలనీకి చెందిన దత్తాత్రి అనారోగ్య కారణంగా శస్త్ర చికిత్స చేయించుకోవడం జరిగింది. ఆర్థిక ఇబ్బందులలో ఉన్న దత్తాత్రి సిఎం రిలీఫ్‌ఫండ్ కోసం దరఖాస్తు చేసుకోగా రూ.60 వేలు మంజూరయ్యాయి. అదే విధంగా 7వ డివిజన్ ఆంజనేయనగర్‌కునివాసి ఎం.శైలజకు కూడా రూ.60 వేల సహాయం మంజూరైంది. ఇందుకు సంబంధించిన చెక్కులను లబ్ధిదారులకు మంద సంజీవరెడ్డి మంగళవారం అందజేశారు. ఈ కర్యాక్రమంలో బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మీసాల క్రిష్ణ, 26వ డివిజన్ ఇంచార్జి రాసాల మహేష్, పులకండ్ల కీర్గన్ రెడ్డి ఉప్పరి విజయ్, మోతె రాజు, వీరారెడ్డి కాలనీ అధ్యక్షుడు పాల్గొన్నారు.



సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న మంద సంజీవరెడ్డి, తదితరులు

# అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకం

**-పేదలకు సంఘాలు ఎంతో తోడ్పాటును అందిస్తాయి**
**-ఎంపిపి టి.అనురాధరమేష్**




మాట్లాడుతున్న యంపిపి టి.అనురాధరమేష్

**పెద్దేముల్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** పేద, నిరుపేదలకు పొదుపు సంఘాలు ఎంతో తోడ్పాటును అందిస్తాయని, అభివృద్దిలో మహీళల పాత్ర ఎంతో కీలకమని యంపిపి టి.అనురాధరమేష్ అన్నారు. మంగళవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని రైతుబజార్‌లో మండల మహీళా పరస్పర సహకార పొదుపు సమాఖ్య 15వ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యంపిపి టి.అనురాధరమేష్ మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న పొదుపు సంఘాలను బలోపేతం చేసేందుకు అవగాహన కల్పించాలని అన్నారు. ఇండ్లులేని నిరుపేదలు కూడా స్వయం సంఘాలలో చేరి తద్వారా ఆర్‌సీసీ ఇండ్లు కట్టుకోవడం అభినందనీయమని అన్నారు. తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తేనే సంఘాలు అభివృద్ధి చెందెందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు.మహీళల భాగస్వామ్యంతోనే అభివృద్ది సాధ్యమని, మహీళల సంక్షేమానికి సిఎం కేసిఆర్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని అన్నారు. యంపిడిఓ లక్ష్మప్ప మాట్లాడుతూ పొదుపు సంఘాల ద్వారా ఎంతో మంది మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందారని అన్నారు. మునుముందు కూడా మహిళలు అన్ని రంగాలలో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఏపిఎం బాలయ్య మాట్లాడుతూ ప్రస్తుతం బ్యాంకుల ద్వారా రూ. 9 కోట్ల రుణాలు అందజేసామని, అందులో 90 శాతము రికవరి చేసినట్లు చెప్పారు. రాబోయే మార్చి 2024 నాటికి రూ. 30 కోట్ల రుణాలు ఇప్పించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం మహీళా పరస్పర పొదుపు సమాఖ్య రూ. 24 లక్షలు లాభాల్లో ఉన్నట్లు తెలిపారు. ఇప్పటికి దాదాపు 900 పై చిలుకు స్వయం సంఘాలు ఉన్నాయని, రాబోయే రోజులలో వాటిని మరిన్ని పెంచెందుకు కృషిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు అండాళమ్మ,ఉపాధ్యాక్షురాలు యశోద, కార్యదర్శి అక్షయ, సహయ కార్యదర్శి పద్మమ్మ, కోశాధికారి మంజుల,అకౌంటెంట్ డి,లక్ష్మి, సీసీలు కే.సత్యనారాయణ, యండి,సయీద్,జె,లక్ష్మయ్య, యం.నర్సమ్మ, జి,మంజుల, టి.స్వప్న, సి,అనంతయ్య, యం.వీరప్ప, బి,బాల్‌రాజ్, జె, వెంకటేష్,కంప్యూటర్ ఆపరేటర్ జే.శ్రీనివాస్, అటెండర్ సిహెచ్ రాములు, ఆయా గ్రామాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా బిఆర్ఎస్ పనిచేస్తుంది : మంత్రి సబితారెడ్డి



బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికిన సబితారెడ్డి

**కందుకూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గం కుమ్మరసంఘం అధ్యక్షులు నేదునూరు మాజీ ఎంపిటిసి బాలయ్య వివిధ పార్టీలకు చెందిన తన అనుచరులతో పెద్దఎత్తున తరలివచ్చి మంత్రి సబితాఇంద్రారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మంగళవారం నియోజకవర్గం పరిదిలోని మీర్పేట క్యాంపు కార్యాయలంలో మంత్రి సబితారెడ్డి పార్టీలో చేరిన వారందరికి బిఆర్ఎస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ది సంక్షేమ కార్యాక్రమాలు నచ్చి ప్రజలు బిఆర్ఎస్ పార్టీ వైపు అకర్షితులవుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకువెల్లాలని విపక్షాల ఆరోపణలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బాలరాజ్ మాట్లాడుతూ... మంత్రి సబితాఇంద్రారెడ్డి నాయకత్వంలో మహేశ్వరం నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్దిలో దూసుకు పోతుందన్నారు. పార్టీకి సైనికులుగా పనిచేసి పార్టీని మల్లిఅధికారంలోకి తీసుకు రావడానికి తమవంతు కృషిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిద పార్టీలకు చెందిన కుమ్మర సంఘం ప్రతినిదులతో పాటు మహేశ్వరం మార్కెట్ కమిటీ చేర్మెన్ యస్ సురేందర్‌రెడ్డి, పిఎసిఎస్ చేర్మెన్ డి చంద్రశేఖర్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మన్నె జయేందర్, నేదునూరు సర్పంచ్ కె రామక్రిష్ణారెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ పాండురంగారెడ్డి, మేఘనాద్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి ఉన్ని వెంకటయ్య, అమరేందర్‌రెడ్డి,ప్రకాశ్‌రెడ్డి, ఎంపిటిసి సురేష్, మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు విఘ్నేశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ యాదిరెడ్డి, దీక్షిత్‌రెడ్డి, పూర్ణచెందర్, గొరిగె రాజు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

**- కర్ణాటక రాష్ట్ర వైద్య, విద్యా శాక మంత్రి శరణుప్రకాష్ పాటిల్**



సమావేశంలో మాట్లాడుతున్న కర్ణాటక మంత్రి

**తాండూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త :** వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని కర్ణాటక రాష్ట్ర వైద్య, విద్యా, స్కిల్ డెవలప్‌మెంట్ శాఖ మంత్రి శరణు ప్రకాష్ పాటిల్ అన్నారు. మంగళవారం తాండూరు పట్టణంలోని బాలాజీ హస్పిటల్‌లో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి మంత్రి ముఖ్య అథితిగా హజరై ప్రారంబించారు. అనంతరం ఆస్పత్రి నిర్వాహకులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్‌కుమార్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ సునితాసంపత్‌లతో కలిసి విలేకరులతో మాట్లాడారు... తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం గత తొమ్మిదేళ్ల పాలనలో అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని అన్నారు. ఈ ప్రాంతంలోని రోడ్ల దుస్థిని చూస్తుంటేనే అభివృద్ధి ఏ విధంగ ఉందో తెలుస్తుందన్నారు. కర్ణాటకలో ప్రజలను ఎంతో నమ్మకంతో కాంగ్రెస్‌ను గెలిపించారని గుర్తు చేశారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికి గృహలక్ష్మి కింద నగదు అందజేస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా వచ్చే డిసెంబర్ వరకు రాష్ట్రంలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతిని అమలు చేస్తున్నట్లు వివరించారు. తెలంగాణలో కూడా కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని పేర్కొన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజలు విరక్తి చేందారని అన్నారు. తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మంత్రి ధీమా వ్యక్తం చేశారు.

## పంచాయతీ వార్డు సభ్యుల మూకుమ్మడి రాజీనామాలు



పూడూరు ఎంపిడిఓ సూపరింటెండెంట్ వరలక్ష్మీకి రాజీనామా పత్రాలను అందజేస్తున్న చెన్‌గోముల్ పంచాయతీ వార్డు సభ్యులు

**పూడూరు, ఆగస్టు 27, ప్రభాతవార్త :** గ్రామ సర్పంచ్ తమకు కనీస సమాచారంకూడా ఇవ్వడం లేదని ఆరోపిస్తూ మండల పరిధిలోని చెన్‌గోముల్ గ్రామ పంచాయతీకి చెందిన ఏడుగురు వార్డు సభ్యులు మూకుమ్మడిగా రాజీనామా చేశారు.ఈ మేరకు మంగళవారం పూడూరు ఎంపిడిఓ కార్యాలయంలో సూపరింటెండెంట్ వరలక్ష్మీకి మన్నెగూడెం లలిత 1వ వార్డు,విస్నాపురం యాదగిరి 2వ వార్డు,అక్నాపురం నర్సింలుగౌడ్ 3వ వార్డు,మల్కాపురం స్వప్న 4వ వార్డు,తహిమన నస్రీన్ 6వ వార్డు,మన్నెగూడెం ఆనందం 11వ వార్డు సభ్యులు తమ రాజీనామాలతో కూడిన ఒకే పత్రాన్ని అందజేయగా,హనుమండ్లకాడి శ్రావణి 10వ వార్డు సభ్యురాలు వేరుగా రాజీనామా పత్రాన్ని సమర్పించారు.దీంతో గ్రామం పంచాయతీలో మొత్తం 12 మంది వార్డు సభ్యులకు గాను ఆరుగురు కాంగ్రెస్,ఒకరు బిఆర్ఎస్‌కు చెందిన వార్డు సభ్యులు రాజీనామాలు సమర్పించడంతో ఐదుగురు సభ్యులు మాత్రమే మిగిలి ఉన్నారు.ఈ సందర్భంగా రాజీనామాలు సమర్పించిన పలువురు వార్డు సభ్యులు మాట్లాడుతూ తమకు గ్రామ సర్పంచ్ మల్లిక ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఒంటెత్తు పోకడలతో కార్యక్రమాలను కొనసాగించడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

**కొడంగల్,అగష్టు 29ప్రభాతవార్త**

తెలుగు భాషా దినత్సవాన్ని మంగళవారం పట్టణంలోని నవీన ఆదర్శ హైస్కూల్‌లో ఘనంగా నిర్వహించారు.తెలుగు బాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ డీవీ.నరేష్‌రాజ్ మాట్లాడుతు గిడుగు రామ్మూర్తి జీవిత చరిత్ర గురించి విద్యార్దులకు వివరించారు.అనంతరం విద్యార్దులచే తెలుగు పద్యాలు,గేయాలు,పాటలు,ఉపన్యాస పోటీలు నిర్వహించారు.అలాగే సోర్ట్స్ డే నిర్వహించి విద్యార్దులకు ఆటల పోటీలు నిర్వహించారు.

## బషీరాబాద్‌కు సామాజిక ఆరోగ్యకేంద్రం మంజూరు

**- ఆసుపత్రి నిర్మాణానికి 10.60కోట్ల నిధులు కేటాయింపు**
**-490 జీవో జారీ చేసిన వైద్యవిధాన పరిషత్**

**బషీరాబాద్,ఆగష్టు 29,ప్రభాతవార్త:** తాండూర్ నియోజకవర్గంలో అత్యంత వెనుకబడిన బషీరాబాద్ మండలానికి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి చేసిన ప్రతిపాదనతో 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రంను తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసింది.ఈ మేరకు తెలంగాణ వైద్యవిధాన పరిషత్ 490 జీవోను జారీ చేస్తూ, సామాజిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం కోసం.రూ.10.60 కోట్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ ఆరోగ్య కేంద్రం నిర్మాణంతో మండల ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుబాటులో వస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రస్తుతం బషీరాబాద్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాత్రమే ఉందని,సామాజిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించి పూర్తి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావుకు రోహిత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## కనీస వేతనాలు అందించాలంటూ...

**-ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడించిన ఆశా కార్యకర్తలు**




ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడిలో పాల్గొన్న ఆశా కార్యకర్తలు

**కొడంగల్,అగష్టు 29ప్రభాతవార్త**

కనీస వేతనాలు అందిస్తు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తు ఆశా కార్యకర్తలు మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు.సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య అద్వర్యంలో కొడంగల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ఆశా కార్యకర్తలు ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఫిక్స్ వేతనం ఇవ్వాలని కనీస వేతనం రూ.18000 అందించడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.అలాగే పీఎఫ్ సౌకర్యం కల్పించాలని,ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని వారు కోరారు.కార్యక్రమంలో ఆశాకార్యకర్తల సంఘం తాలూకా అద్యక్షురాలు జె.స్వాతి,కార్యదర్శి ఎం.సాయమ్మ,అశోక రాణీ,పుష్ప,శ్రావణీ, వెంకటమ్మ ,సువర్ణ,అనసూయ, తిరుపతమ్మ,వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతే లక్ష్యం

**- కాంగ్రెస్ నాయకలు సుంకిరెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న సుంకిరెడ్డి

**మాడ్గుల,ఆగష్టు29,ప్రభాతవార్త:-** మహిళా సాధికారతే లక్ష్యంగా పని చేసు ముందుకు సాగుతున్నామని కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు.మంగళవారం మాడ్గుల మండల కేంద్రంలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పటు చేసిన మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఎంపీపీ గౌరవరం పద్మారెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మహిళలు అని రంగాలలో ముందడుగు వేయాలన్నారు.ఒక్కప్పుడు మహిళలు వంటింటికే పరిమితం అయేవారు.అలా కాకుండ ప్రతి మహిళ ప్రతి రంగంలో రానిచాలంన్నారు.తాను గత పది నెలల నుండి విద్యా,వైద్యం,ఉపాది కార్యక్రమాలు ప్రతీ గ్రామానికి తీసుకెళుతున్నామని,ఉపాదిలో భాగంగానే మహిళా సాధికారతే లక్ష్యంగా ఈ ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కార్యక్రమం చేపట్టామని అన్నారు మండలంలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీపీ జంగయ్య,ఎంపీటీసీ సభ్యులు నారమ్మ,సర్పంచ్ హంసీ,స్వప్న, వెంకటమ్మ,జంగయ్య,జైపాల్‌రెడ్డి,కృష్ణయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు కేంద్రం కృషి

**- గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించడం హర్షనీయం**

**తాండూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త :** మహిళా సాధికారతకు కేంద్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని బీజేపీ పట్టణ అధ్యక్షులు సుదర్శన్‌గౌడ్ అన్నారు. మంగళవారం ఓ ప్రకటనలో మాట్లాడుతూ.. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజల సౌకర్యార్థం గ్యాస్ సిలిండర్‌పై రూ.200లు, ఉజ్వల పథకం ద్వార గ్యాస్ సిలిండర్ వినియోగదారులకు రూ.400 తగ్గించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరుపేదలకు అండగా ఉంటుందని తెలిపారు. దేశ వ్యాప్తంగా సుమారు 75లక్షల మందికి ఉజ్వల పథకం ద్వార ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించిన ఘనత ప్రధాని మోడీకే దక్కిందని అన్నారు.

## పరిగిలో జాతీయ క్రీడా దినోత్సవం



**పరిగి ఆగస్టు29,ప్రభాతవార్త :** క్రీడా దినోత్సవం సృష్టికర్త హాకి మాంత్రికుడు ధ్యాన్‌చంద్ పుట్టినరోజును పురస్కరించుకుని వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపల్ పరిధిలోని మహాత్మా జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల,కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.విద్యార్థులు స్పోర్ట్స్ డే ఆకృతిలో కూర్చుని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవ ఆవశ్యకతను పాఠశాల ప్రిన్సిపాల్ రశ్మిత,వ్యాయామ ఉపాధ్యాయుడు అశోక్ ,విద్యార్థులకు వివరించారు.చదువు ఎంత ముఖ్యమో ఆటలు కూడా అంతే ముఖ్యమని చదువులో ఆసక్తి,ప్రతిభ పెరగాలంటే క్రీడలు అవసరమని క్రీడల వలన శారీరకంగా,మానసికంగా శక్తి సామర్థ్యాలు పెరుగుతాయన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల,కళాశాల అధ్యాపకులు,సిబ్బంది, విద్యార్థుల పాల్గొన్నారు.

## గోకఫస్లాబాద్‌ను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి



విలేకరులతో మాట్లాడుతున్న అఖిల పక్షం నాయకులు

**దౌల్తాబాద్, ఆగస్టు 29 ప్రభాతవార్త:** దౌల్తాబాద్ మండల పరిధిలోని గోకఫస్లాబాద్‌ను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని వివిధ పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మండల ఏర్పాటుకు అఖిల పక్షం సమావేశాన్ని నిర్వహించి తీర్మానం చేశారు. అన్ని అర్హతలు ఉన్న గోకఫస్లాబాద్‌ను మండలంగా ఏర్పాటు చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే చొరవ చూయించాలన్నారు. మండల ఏర్పాటు కోసం బుధవారం దౌల్తాబాద్ అంబేడ్కర్ చౌరస్తాలో ఉదయం 10 గంటలకు అఖిల పక్షం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, అఖిల పక్షం నాయకులు పాల్గొన్నారు.

## హామీలను అమలు చేయాలని కలెక్టర్,తహసీల్దార్‌కు వినతి



వికారాబాద్‌లో కలెక్టర్‌కు వినతి పత్రం అందిస్తున్న టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సావిత్రి

**దౌల్తాబాద్, ఆగస్టు 29 ప్రభాతవార్త:** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయాలని టీడీపీ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, కొడంగల్ తహసీల్దార్ బి.విజయ్‌కుమార్‌కు వినతి పత్రాలు అందించారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ పిలుపు మేరకు వినతి పత్రాలు అందించినట్లు పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సావిత్రి తెలిపారు. ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ ఇచ్చిన హామీలు దళితులకు మూడెకరాల భూ పంపిణీ, నిరుపేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు, నిరుద్యోగ భృతి తదితర వాటిని విస్మరించిందని ఆరోపించారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి అనసూయ, బీసీ నేతలు భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అర్చకుల వేతనాల పెంపుపై హర్షం

**కొడంగల్,అగష్టు 29ప్రభాతవార్త**

ధైప,దీప నైవేద్య అర్చకుల(డీడీఎన్ఎస్)కు వేతనాలు పెంచూత జీఓ విడుదల చేయడంపట్ల డీడీఎన్ఎస్ జిల్లా అద్యక్షులు లోకూర్తి జయతీర్ధాచారీ,అర్చకులు ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మంగళవారం పట్టణంలో వారు విలేకరులతో మాట్లాడుతు రూ.6వేల వేతనం నుంచి రూ.10వేల వేతనం పెంచుతూ జీఓనెంబర్ 128 ద్వారా ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు.ఈ సందర్భంగా బుధ,గురువారం రుజోల్లో ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తు ముఖ్యమంత్రి కేసీఆర్ పేరుతో అర్చనలు చేయాలని సూచించారు.మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి,దేవాదాయ శాఖ కమీషనర్ అనిల్‌కుమార్ సహకరించిన రమాణా చారీ, వేణుగోపాలాచారీ,డీడీఎన్ఎస్ రాష్ట్ర అద్యక్షులు వాసుదేవశర్మలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.డీడీఎన్ఎస్ అద్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలకు అర్చకులు అందరూ సంఘటితంగా పాల్గొనాలని అన్నారు.

## మున్నూర్‌కాపుల ముందస్తు అరెస్టు



మున్నూర్‌కాపులను పోలీసులు అదుపులోకి తీసుకున్న దృశ్యం

**కొడంగల్,అగష్టు 29ప్రభాతవార్త :** ప్రగతి భవన్ ముట్టడికి వెళ్తున్నారనే సమాచారంతో కొడంగల్‌లో మున్నూర్‌కాపులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హైద్రాబాద్‌లోని ప్రగతిభవన్ ముట్టడికి వెళ్తున్నారనే అనుమానంతో అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.అనంతరం వ్యక్తిగత పూచికత్తుపై వారిని విడుదల చేశారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు బొంకురు శంకరప్ప,బి.కిష్టప్ప,కానుకుర్తి నర్సి రెడ్డి,అర్గె ఓంప్రకాష్,సిరుసని శ్యాంసుందర్‌లు మాట్లాడుతు తెలంగాణా రాష్ట్రంలో మున్నూర్‌కాపులు వ్యవసాయం చేసుకుంటూ గౌరవంగా జీవిస్తున్నారని అన్నారు.వ్యవసాయమే జీవనాధారంగా బతుకుతున్న తాము ఏ పార్టీలకు అనుకూలం,వ్యతిరేకం కాదని అన్నారు.ప్రస్తుత సీఎం కేసీఆర్ మున్నూర్‌కాపులను విస్మరించారని అన్నారు.కొడంగల్‌లో మున్నూర్‌కాపులకు కమ్యూనిటీ భవన నిర్మాణానికి స్థలం,నిధులు మంజూరీ చేయాలని వారు డిమాండ్ చేశారు. మున్నూర్ కాపుల ఐక్యత,ఆర్దికాభివృద్ధి,సమానత్వం కోసం పోరాటం చేస్తున్నట్లు తెలిపారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి : సిఐ హనుమాన్ గౌడ్

**మేడ్చల్, ఆగస్టు 29. ప్రభాతవార్త :** పాత కసులను సత్వరమే పరిష్కరించుకునేందుకు ఏర్పాటు చేస్తున్న లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ ట్రాఫిక్ సిఐ హనుమాన్ గౌడ్ ఓ ప్రకటనలో కోరారు. సెప్టెంబర్ 1 నుండి 9వ తేదీ వరకు లోక్ అదాలత్ కార్యక్రమంలో పలు రకాల పాత కేసులను పరి ష్కరించుకోవాలని అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్, డ్రైవింగ్ లైసెన్ లేకుండా పట్టుబడిన వారు సంబందిత పత్రాలతో మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని కోరాదు.